Public Relations, Hyd.

వెకో మాదీఫల
గర్భిణి స్త్రీలకు కలుగు వాంతులను మలబద్ధకము పోగొట్టి వాత, పైత్యములను హరించు ప్రత్యేకత కలిగియున్నది.
అన్ని మందుల షాపులలోనూ దొరుకును.
"వెకో" (Registered Trade Name)
శాస్త్రీయ అవుషధములు క్యాబలాగు ఉచితం
ఏజంట్సు:
సీతారామా జనరల్ స్టోర్సు (ఏజన్సీస్)
విజయవాడ-1. :: సికింద్రాబాద్-3.

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd. H. NO. 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 55, సంచిక 107

విజయవాడ, మంగళవారం 16—7—1968 THE ANDHRA PATRIKA ఉదయం *** 6 పుటలు 12 పైసలు

అందమునకు. నాణ్యతకు.
సింగార్ నగల నే! వాడండి!
కేటలాగు ఉచితం.
సింగార్ గోల్డు కవరింగ్ వర్క్స్ (రజిస్టర్డు)
H.O. మచిలీపట్నం (A.P.)

రాష్ట్రశాసనమండలి అధ్యక్షులుగా శ్రీ రంగారెడ్డి పదవీ స్వీకారం

ముఖ్యమంత్రి ప్రభృతుల అభినందన

సభ గౌరవ ప్రతిష్ఠలు ఇనుమడించేట్లుగా వ్యవహరించగలమని రంగారెడ్డి హామీ

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) హైదరాబాద్, జూలై 15:

ఆంధ్రప్రదేశ్ శాసన మండలి అధ్యక్షులుగా శ్రీ పిడతల రంగారెడ్డి యివాళ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. శాసన మండలి ఉపాధ్యక్షులు శ్రీ మానుడిపూడి ఆనందం యివాళ 11 గంటలకు ఈ ప్రకటనను చేసినప్పుడు హర్షధ్వానాల మధ్య సభ్యులు దానిని స్వీకరించారు.

వెంటనే, ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, ప్రతిపక్ష నాయకుడు శ్రీ వి. పి. రామచారి సభలో ఆసీనులై వున్న శ్రీ పిడతల రంగారెడ్డిని అధ్యక్ష పీఠానికి కొనిపోయారు. శ్రీ రంగారెడ్డి అధ్యక్షస్థానం వద్దకు రాగానే, అధ్యక్ష స్థానంలో వున్న శ్రీ ఆనందం వారితో కరచాలనం చేసి ఆసనాన్ని వారికిచ్చి స్వాగత మిచ్చారు.

శ్రీ రంగారెడ్డి గుణగణాలను ఆయన ప్రశంసిస్తూ, ఈ సభ ఏర్పరచిన ఉన్నత సంప్రదాయాలను వారు కొనసాగించగలరనే ఆకాంక్షను వెల్లడించారు.

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, ప్రతిపక్ష నాయకుడు శ్రీ వి. పి. రామచారి, పూర్వాధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య ప్రభృతులు శ్రీ రంగారెడ్డిని అభినందిస్తూ, సభయొక్క కీర్తిప్రతిష్ఠలను వారు ఇనుమడింప చేయగలరన్న ఆకాంక్షను వెల్లడించారు.

అధ్యక్షులు శ్రీ రంగారెడ్డి అభినందన పరంపరకు, సభ్యులు తమ యెడజూపిన అపూర్వ ఆదరానురాగాలకు ధన్యవాదాలు చెబుతూ, పెద్దలు పెట్టిన ఒరవడిలో నడుచుకుంటూ ప్రగతి పథంలో ఉన్నటువంటి ఆంధ్రజాతి శాసనమండలి కీర్తిప్రతిష్ఠలు ఇనుమడించే విధంగా నిష్పాక్షికంగా ప్రవర్తించగలమని అన్నారు.

తాము కాంగ్రెసుపార్టీ సభ్యత్వానికి రాజీనామా ఇచ్చినా ఇవ్వకపోయినా, తాము అధ్యక్షులుగా అన్ని పార్టీలకు అతీతులుగా వ్యవహరించి, చక్కని ఆదర్శాన్ని నెలకొల్పడానికి ప్రయత్నించగలమని, తమను పార్టీనుంచి రాజీనామా ఇవ్వాలని కొందరు సభ్యులిచ్చిన సలహాను గురించి తాము తక్షణమే ఏమీ చెప్పగల స్థితిలో లేమని, కొంత గడువు అవసరమని ఆయన తెలియజేశారు.

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి శ్రీ రంగారెడ్డిని అభినందిస్తూ, విద్యార్థి దశ నుంచి శ్రీ రంగారెడ్డి దేశసేవాసక్తిని, కారాగారంలో తమకుగల అనూహ్య పరిచయమును, వారికి వివిధ రంగాలలోగల అనుభవమును, దక్షతను ప్రశంసించారు. అట్టి వారు సభాధ్యక్షులవడం ఆనందదాయకమని, వారి అధ్యక్ష పదవి చరిత్ర ప్రసిద్ధి కాగలదని ఆశిస్తున్నామని అన్నారు.

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులుగా, శ్రీ సంజీవయ్య మంత్రివర్గంలో మంత్రిగా, వారియెడ ప్రజలకు కలిగిన ప్రేమ, గౌరవం మన్ననల స్మరిస్తూ, వారి విధిని జయప్రదంగా జరిపే ఆకాంక్షను వెల్లడించారు.

(మిగతా 4 వ పేజీలో)

సభాపతుల సీమ రాయలసీమ!

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 15: ఇంత వరకు రాయలసీమను రాళ్లసీమగాను, పత్నాల సీమగాను మాత్రమే ఎరుగుదుము గాని, ఇప్పుడు దానిని సభాపతుల సీమగా చెప్పుకోబోతున్నామని, నేడు రాష్ట్ర శాసనమండలిలో ఒక సభ్యుడు అన్నారు.

మండలి నూతన అధ్యక్షుని, మరొక సభ్యుడు శ్రీ జి. రామిరెడ్డి భగవంతునితో పోల్చగా, శ్రీ దివి కొండయ్యమాట్లాడుతూ, అనుభవంగల రైతుగా నూతన అధ్యక్షుడు శ్రీ పిడతల రంగారెడ్డి ఏ చెట్టుకెంత పోషణ ఇవ్వాలో తెలిసిన ప్రజ్ఞానిధి అని అన్నారు.

నంబియార్ కేసులో స్టే రద్దుకు హైకోర్టులో ప్రభుత్వ దరఖాస్తు

ప్రభుత్వనిర్ణయం: చార్జిలీసుకున్న తర్వాతే "స్టే" పచ్చినట్లు ముఖ్యమంత్రి వెల్లడి

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి) హైదరాబాద్, జూలై 15:

ప్రత్యేక పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ నంబియార్ కేసులో ఇచ్చిన 'స్టే' ఉత్తర్వును రద్దుచేయవలసిందిగా హైకోర్టులో ప్రభుత్వం దరఖాస్తు చేయగలదని నేడు శాసనసభలో ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు.

శ్రీ టి. నాగిరెడ్డి ప్రభృతులు అడిగిన స్వల్పవ్యవధి ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానం ఇస్తూ, శ్రీ నంబియార్‌నుంచి చార్జి తీసుకున్న తర్వాత హైకోర్టు స్టే ఇవ్వడంవల్ల, దీని ఫలితం లేకుండా పోయిందని అన్నారు. ఈ కేసును కేంద్ర సేర పరిశోధక శాఖ ఇంకా దర్యాప్తు జరుపుతున్నందున, ఈ కేసు వివరాల బోరికి పోవడం సమంజసం కాదని ముఖ్యమంత్రి అన్నారు. ఈ దర్యాప్తు త్వరలోనే పూర్తి కాగలదని తాము ఆశిస్తున్నామన్నారు.

నంబియార్ సస్పెన్షన్ కేసులో హైకోర్టు స్టే ఇచ్చినందున, ఈ విషయంలో ప్రభుత్వం ఏమి చేయదలచింది అని శ్రీ టి. నాగిరెడ్డి ప్రశ్నించారు.

ముఖ్యమంత్రి జవాబిస్తూ, హైకోర్టు స్టే ఉత్తర్వును జారీ చేయడానికి ముందే శ్రీ నంబియార్‌నుంచి చార్జి తీసుకోవడం జరిగిందనీ, అందువల్ల స్టే ఫలితం లేకుండా పోయిందనీ, అయినప్పటికీ స్టే ఉత్తర్వు రద్దుకై హైకోర్టులో ప్రభుత్వం దరఖాస్తును దాఖలు చేయగలదనీ చెప్పారు.

ప్రభుత్వం సస్పెండ్ చేసిన మిగతా ఇద్దరు పోలీసు అధికారులకు సంబంధించిన పరిస్థితిని తెలియజేయవలసినదిగా శ్రీ సి.వి.కె. రావు అడిగారు.

శ్రీ నంబియార్‌పై గల ఆరోపణలు ఆయన

(మిగతా 3 వ పేజీలో)

ఫైర్మన్ల సమ్మెలో పోలీసుజోక్యం లేదు

శాసన సభలో విరామ తీర్మానంపై ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి స్పష్టీకరణ

హైదరాబాద్, జూలై 15: దక్షిణ మధ్య రైల్వేలో ఫైర్‌మన్‌ల సమ్మె కారణంగా శాంతిభద్రతలకు భంగం వాటిల్లి లేదని నేడు రాష్ట్ర శాసనసభలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు. ఫైర్‌మన్‌ల ఆందోళనను అణచడానికిగాని, ఉద్యమాన్ని ధ్వంసం చేయడానికిగాని పోలీసులను ఉపయోగించలేదనికూడా ఆయన చెప్పారు.

ఉగ్రవాది మార్క్సిస్ట్ నాయకుడు శ్రీ టి. నాగిరెడ్డి ప్రతిపాదించిన వాయిదా తీర్మానానికి ముఖ్యమంత్రి సమాధానం ఇస్తూ, ఈ సమ్మె విషయం రైల్వే బోర్డుకు సంబంధించినది కాబట్టి, రాష్ట్రప్రభుత్వం అసలు రంగంలోకి రాలేదన్నారు. శాంతిభద్రతలకు భంగం వాటిల్లినప్పుడు మాత్రమే రాష్ట్రప్రభుత్వం జోక్యం చేసుకుంటుందన్నారు.

అయితే, సమ్మెవల్ల తీవ్ర పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ విషయాన్ని గురించి ఢిల్లీలో గ్రిందటి నారం లాము, కేరళ, మైసూరు, మద్రాసుముఖ్యమంత్రులుసంప్రదింపులుజరిపామన్నారు. అప్పుడు తమ అందరి తరపునా ప్రధానమంత్రిని కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాడ్ కలుసుకుని, ఈ వివాదాన్ని శీఘ్రంగా పరిష్కారం చేయవలసినదిగా కోరారన్నారు.

తీర్మానం స్వీకరణానంతరాలపై అంతకు ముందు శ్రీ టి. నాగిరెడ్డి మాట్లాడుతూ, సమ్మె ఫలితంగా ప్రయాణికులకు, వర్తకులకు ఎంతో అసౌకర్యం కలుగుతున్నదన్నారు. వివాదాన్ని పరిష్కరించడానికి జోక్యం చేసుకోవడం ప్రభుత్వ కర్తవ్యంగా తాము భావిస్తున్నామన్నారు. ఫైర్మన్ల స్థానంలో ప్రాంతీయ సేన పనియోగానికి అభ్యంతరం తెలుపుతూ, అది లంపోళనను 'భగ్నం'చేయడమేనని ఆయన పేర్కొన్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య మాట్లాడుతూ, సమ్మె చేస్తున్న ఫైర్మన్లకు సంబంధించిన సంధానం ప్రతినిధులను చర్చలకు పిలవడం జరుగుతున్నదన్నారు. ఫైర్మన్ల ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలన్నారు.

ముఖ్యమంత్రి ప్రకటన అనంతరం, సభాపతి స్థానంలోవున్న ఉపసభాపతి వాయిదా తీర్మానాన్ని త్రోసివేశారు.

మద్యనిషేధ శాఖలో అవినీతి నిర్మూలనకు కృషి

—అసెంబ్లీలో మంత్రి వాగ్దానం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, జూలై 15:

మద్యనిషేధశాఖలో అవినీతి నిర్మూలనకు ప్రభుత్వం తీవ్ర మైన చర్యలు తీసుకోనగలదని ఎక్సైజుశాఖామంత్రి శ్రీ వెంగళ్ళ సత్యనారాయణరావు నేడు శాసనసభలో ప్రకటించారు.

ఆంధ్రప్రదేశ్ ఎక్సైజు చట్టం సవరణ బిల్లు తొలి పఠనం పై సభ వారి చర్చకు మంత్రి సమాధానం చెబుతూ, మద్యనిషేధ శాఖలో అవినీతి కొంతవరకు వున్న మాట నిజమని అంగీకరించారు.

మద్యనిషేధం కట్టుదిట్టంగా అమలు జరుపుతున్న మూడు మోడల్ జిల్లాలలో ఈ అవినీతి చాలవరకు నిరోధించబడినదని కూడా శ్రీ సత్యనారాయణరావు అన్నారు.

ఈ బిల్లుద్వారా ఈ చట్టం అతిక్రమణకు [illegible] నిత్తనేరాలన్ని నిర్ణయం జరిగినప్పుడు ఒకనోటిఫికేషన్ ద్వారా ఆంధ్ర ప్రాంతానికి వర్తింపచేయడానికి అధికారాన్ని ప్రభుత్వం పొందుతూవున్నదని చెప్పారు.

అయుర్వేదం టానిక్ పేరులో దేశవాళీ సారాలు అమ్మకాలు జరుగుతూవుండటం మన్ను మంత్రి తన ఆందోళనను ప్రకటిస్తూ, ఆయుర్వేద ఫార్మసీలపై ఈ విషయంలో ప్రభుత్వం గట్టి నిఘా ఉంచగలదని సూచించారు.

ఆంధ్రప్రాంతంలో మద్యనిషేధం కట్టుదిట్టంగా అమలు చేయడానికి అవసరమైన చర్యలు అన్నీ తీసుకొనగలమని కూడా సభవారికి మంత్రి వాగ్దానం చేశారు.

సాగర్ నీరు 18న విడుదల

మరో 60 వేల ఎకరాలకు లభ్యం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 15: నాగార్జున సాగర్ రిజర్వాయర్ నుంచి కుడి, ఎడమ కాలవలకు జూలై 18వ తేదీన నీరు వదలబడుతుందని, రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో తెలియ జేస్తున్నది.

కృష్ణానదిలో లక్ష క్యూసెక్కుల నీరు ఉన్నదని, నాగార్జునసాగర్ రిజర్వాయర్ నీటి మట్టం రోజుకు అయిదు అడుగుల చొప్పున పెరుగుతున్నదని ఆ ప్రకటన తెలిపింది. జూలై 17 నాటికి రిజర్వాయర్ నీటిమట్టం 490 అడుగుల వరకు పెరిగే అవకాశం ఉన్నది. అందువల్ల జూలై 18 నుంచి రెండు కాల్వలకు నీరు వదలాలని నిర్ణయించబడింది.

దక్షిణ పార్శ్వాన ఉన్న బుగ్గవాగు రిజర్వాయర్, వామపార్శ్వాన ఉన్న దేవులపల్లి తటాకం జూలై 22 నాటికి నీటితో నిండగలవని భావించబడుతున్నదని, జూలై 26 నుంచి ఉనవదులకు నీరు రావడం ప్రారంభించగలదని ప్రభుత్వ ప్రకటన తెలియ జేసింది. నీటిని తీసుకుని, గరిష్ఠ ప్రయోజనం పొందడానికి వీలుగా ఈ ఏడాది కొత్తగా నీరు అభించే ప్రాంతాలలో పంటకాల్వలతో అన్ని నిర్మాణాలు పూర్తి చేయడానికి అన్ని చర్యలుగైకొనబడినవని ఆ ప్రకటన తెలిపింది.

ఎడమ వైపున 7 నుంచి 10 బ్లాకులలో గల 30 వేల ఎకరాలకు, అడ్డంకి బ్రాంచి కాలువలో 29వ మైలు వరకు ఉన్న 30వేల ఎకరాలకు జూలై 28 నాటికి అభించ గలదని ఆశించబడుతున్నది.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఈనెల 9వ తేదీన కలకత్తాకు వెళ్లినప్పుడు బస్సులోనుంచి జనాన్ని అభినందిస్తూ, ఆశ్చర్యం కలిగించిన దృశ్యం

నిషిద్ధజాబితాలో చేర్చిన పత్రికల సమస్యపై పునఃపరిశీలన

ముఖ్యమంత్రి హామీ: అన్నింటిని మతతత్వాన్ని రెచ్చగొట్టేవి తికలుగా పరిగణించలేదని వివరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, జూలై 15:

మతతత్వాన్ని ప్రోత్సహించే పత్రికలని పేర్కొంటూ ప్రభుత్వ ప్రకటనలు యివ్వరాదని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించిన 19 పత్రికల విషయమై ప్రభుత్వం త్వరలో సమీక్ష జరుపుతుందని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి నేడు శాసనసభలో పేర్కొన్నారు.

పత్రికా నిర్వహణ సంప్రదాయాలను విస్మరించి, వ్యక్తి దూషణ జరుపుతూ, వార్తలకు వక్రభాష్యం చెబుతూ ప్రజా బాధ్యతను, శాంతిని బుద్ధిపూర్వకంగా భంగపరిచి మతవైషమ్యాన్ని రెచ్చగొట్టే పత్రికలకు ప్రకటనలు యివ్వరాదని గత ఏప్రిల్‌లోనే నిర్ణయించిందని ముఖ్యమంత్రి అన్నారు. ఈ నిర్ణయం ఫలితంగానే ప్రేస్ అడ్వైజరీ లింక్‌లతో సహా 19 పత్రికలకు ప్రకటనలు యివ్వరాదని ప్రభుత్వశాఖలకు, ప్రభుత్వ ఆధ్వర్యాగల సంస్థలకు ఆదేశాలు జారీచేసినట్లు ఆయన చెప్పారు.

సంక్షిప్తంగా వెలువడిన ప్రభుత్వ ప్రకటన కొన్ని అపోహలకు దారి తీయవచ్చు. అయితే యీ పత్రికలలో ప్రతిఒక్కదానిని మతతత్వ పత్రిక అనిగాని, మతతత్వం ప్రచారం చేసేపత్రికలుఅనిగాని, ప్రభుత్వం పేర్కొన్నదని చెప్పటంతప్పు, ఇటీవల ఢిల్లీలో ప్రేస్ అడ్వైజరీ పత్రిక ప్రతినిధి రాష్ట్ర సమాచారశాఖా మంత్రి శ్రీ లక్ష్మణ్‌బాపూజీని ఢిల్లీలో కలుసుకున్నప్పుడు యీ విషయం స్పష్టంచేశారు. ఆ పత్రికలలో ఒక్కొక్కదాని స్వభావం ఖచ్చితమైన ఆధారాలపై ప్రభుత్వం గైకొనే చర్య ఆధారపడి వుంటుంది అని ముఖ్యమంత్రి ప్రకటించారు.

కొన్ని పత్రికలను మతతత్వం ప్రోత్సహించే పత్రికలు అంటూ వాటికి ప్రకటనలు నిలిపివేస్తూ ప్రభుత్వం చేసిన నిర్ణయంపై ప్రతిపాదింపబడిన సావధాన తీర్మా

(మిగతా 3 వ పేజీలో)

హర్యానా సభాపతి

కాంగ్రెస్ ప్రతినిధి ఎన్నిక

సంగీఘర్, జూలై 15: హర్యానా విధాన సభ సభాపతిగా కాంగ్రెస్ అభ్యర్థి బ్రిగేడియర్ రాన్‌సింగ్ నేడు ఎన్నికైనారు.

ప్రతిపక్ష అభ్యర్థి శ్రీ బల్వంతరాయ్ తయాల్ (బి. కె. డి) ఈ పదవికి పోటీ చేసి ఓడిపోయారు. ఈ ముఖాముఖి పోటీలో శ్రీ సింగ్‌కు 50 వోట్లు రాగా, శ్రీ తయాల్‌కు 27 వచ్చాయి.

ముగ్గురు ఇండిపెండెంటు సభ్యులు శ్రీయుతులు హేదురాజు, చంద్రసింగ్, ఈశ్వర సింగ్‌లు కాంగ్రెస్ పార్టీలో వోటు చేశారు.

నంబియార్ కేసులో స్టే రద్దుకు పిటిషన్

హైదరాబాదు, జూలై 15: శ్రీ ఎ. కె. కె. నంబియార్ స్పెషల్‌ఇన్‌స్పెక్టరు జనరలుగా ఉండగా జూలై 10వ తేదీన జారీ చేయబడిన సస్పెన్షన్ ఉత్తర్వుపై శుక్రవారం నాడు సమర్పించిన తాత్కాలిక స్టే ఉత్తర్వును రద్దు చేయవలసిందిగా సెషన్సుకోర్టు పిటిషనుపై వివరణను, హైకోర్టు డివిజను బెంచి చేపట్టి వాయిదావేసింది. తాత్కాలిక స్టే ఉత్తర్వును నెల లోపలపాటు లభ్యం చేయవలసిందిగా భారత ప్రభుత్వం పిటీషను దాఖలు చేసింది.

భూసార పరీక్షకు సంచార శకటాలు

ఆంధ్రకు కేంద్రం ప్రతిపాదన: తిమ్మారెడి వెల్లడి

హైదరాబాదు, జూలై 15:

ఆంధ్రప్రదేశ్‌కు మూడు భూసారపరీక్షా సంచార శకటాలను కేటాయిస్తామని కేంద్రప్రభుత్వం ప్రతిపాదించిందని, ప్రణాళికా పరిమితికి లోబడి నిధుల లభింపును బట్టి కేంద్రం ప్రతిపాదన ప్రయోజనం పొందగలమని ఆశించబడుతున్నదని, వ్యవసాయమంత్రి శ్రీ తిమ్మారెడ్డి నేడు రాష్ట్ర శాసనసభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వకంగా జవాబిచ్చారు.

1968 డిసెంబరులోగా ఈ శకటాలు కేటాయింపునకు సిద్ధంగా ఉండ గలమని కేంద్రం సూచించిందని మంత్రి చెప్పారు.

అమ్మకం పన్ను బకాయిలు కొన్ని రద్దు

1963—64 నుంచి యింతవరకు రాష్ట్ర ప్రభుత్వం 21, 50,000 రూపాయల మేరకు గల 243 అమ్మకం పన్ను కేసులను రద్దుచేసిందని, నేడు శాసనసభలో లిఖితపూర్వకంగా తెలియ జేయబడింది.

ఈ బకాయిలు వసూలుకు అమ్మకం పన్ను శాఖ గైకొన్న చర్యలు ఫలవంతమైనందున వాటిని రద్దు చేయడం జరిగింది. దీనికి కారణాలు యివి: బకాయిదార్లు రమ వర్తకం నిలిపివేసి, ఆ చోటు విడిచి పోయారు. వారి ఉనికి తెలుసుకోవడం సాధ్యంకాలేదు. కొందరు బకాయిదార్ల వద్ద జప్తుచేయడానికి స్థిర, చరాస్తులేమీలేవు. మరి కొందరు దివాలా అర్జీలు దాఖలు చేశారు.

—:o:—

విజయవాడలో మరొక దొంగ

విజయవాడ, జూలై 15: నేటి సాయంకాలం ఇక్కడ లబ్బీపేటలో ఒక టైలరింగ్ హౌస్ ముందు కూర్చున్న ఒక వ్యక్తిని కర్రలతోను, రాళ్ళతోను కొట్టి పారిపోయారు. ఆ వ్యక్తి రక్తం కక్కుకొని పడిపోవడంతో ఆసుపత్రికి తీసుకొని వెళ్లారు. కొందరు వ్యక్తులు రెండు చిన్న కార్లలో వచ్చి ఈ అమానుషత్వం చేసినట్లు చుట్టుప్రక్కలవారు అంటున్నారు.

జూలై 19 విడుదల
ఒకడొరకడు రెండుకథలు చదివి ముడుతోయా!
శ్రీశంభూఫిల్మ్సువారి
వరతాలు పట్టింపులు
నిర్మాత ధర్మపురి లక్ష్మీనారాయణ చౌదరి
దర్శకత్వం చిలక
ప్రధాన పాత్రలలో అంజలీదేవి

చూశారా! ఆంధ్రప్రజలంతా ఎదేవడి చూసి ఆనందిస్తున్న చిత్రం!
కల్పనా చిత్ర సమర్పణ
అత్తగారు కొత్తకోడలు
నిర్మాత బి. నాగిరెడ్డి దర్శకత్వం బి. విఠలాచార్య సంగీతం పి. సుశీల
NAVRANG

తప్పక చూడండి!
జనరంజని ఫిలింస్ వారి
చల్లని నీడ
రచయిత తాతినేని రామారావు
నిర్మాత డా. కె. వి. సుబ్బయ్య, చిలపతిరావు
దర్శకత్వం రాయల రతీజ

ఆంధ్ర సచిత్ర వారపత్రిక చదవండి

కావలెను

నెలకు రు. 100 నుండి రు. 500 వరకు తమవిరామవేళల్లో సంపాదించుటయిందుఆసక్తి గల పనివారు కావలెను. మా టెరిలిన్ షర్టింగు, సూటింగ్, శాల్వల శాంపిల్స్‌కు వ్రాయండి. ఉచితముగా పంపెదము. Kirti Textile Mills, Ludhiana.

2 నెలల ట్రయినింగ్

P. U. C, H. S. C, S. S. L. C & Matric Passed or failed కు టెలిగ్రఫిస్టులు, టెలిఫోన్ ఆపరేటర్లు, వైర్‌లెస్ ఆపరేటర్లుగా ఉద్యోగముల ట్రయినింగుపొందుటకు 1 రూ. ఎం.ఒ.పంపిన ప్రాస్పెక్టసుపంపబడును. Principal, B. T & T. T. College, Brodipet, Guntur-2. (Govt. Regd)

WANTED

పరీక్షలు ప్యాసై ఉద్యోగము లేనివారు, తప్పి ఉద్యోగం రాదనుకునేవారు, నెలకి రూ. 125 నుండి రూ. 240 ల వరకు వేతనాలతోమంచి ఉద్యోగము సంపాదించుకొనుటకై— ప్రాస్పెక్టస్‌కు 50 పైసలు పంపండి. I. T. Technology (Recognised) Near Krishna Talkies, Rajahmundry-2

వేలము అమ్మకము

ఇండస్ట్రియల్, మెల్టింగ్ స్క్రాప్, రైలు కమ్మెలు, ఖాళీ పీపాలు, స్లాగ్ వగైరాలను (1) మెకానికల్ స్టోర్సు డిపో, గోల్డన్ రాక్ నందు 24—7—68 తేదీనను, (2) ఇంజినీరింగ్ స్టోర్స్ డిపో, గోల్డన్ రాక్‌నందు 25—7—68 తేదీనను, ఈ రెండు దినములలో ఉ. 9 గంటలకు బహిరంగ వేలములో అమ్మబడును. ముర్రేస్, మద్రాసు—1.

లాభ సాటి వ్యాపారము

వివిధ రకములైన ప్రతి నిత్యం వాడుకునే వస్త్రముల, అలంకరణ సామగ్రి, టెరిలిన్ షర్టులు, సాక్సు, ఉక్కు పాత్రలు, అల్లికమరియు రెడిమేడ్ ఉడుపులు విక్రయించుటకు నెలకు రు. 350 మరియు కమిషన్‌మీద పార్టు టైమ్/ఫూర్తి టైమ్ స్త్రీ/పురుషులు సేల్సుమెన్‌గావలెను. మాషరతులకు శాంతిల్సుకు వ్రాయండి. ఉచితంగా పంపెదము. Employment officer(APM331, PB1456Delhi

కావలెను

ఉద్యోగముచేసి రిటైరులయి, ఇంగ్లీషుమకరస్పాండెంటు, టైపువ్రాయుసామర్థ్యతగల ఒకగుమస్తా కావలెను. మచిలీపట్నందగ్గరలో ఉండవలెను. శారదా గోల్డు కవరింగ్ వర్క్సు, చింతకరపూడి పోస్టు—మచిలీపట్నం—2.

మిషనరీ అమ్మకము

సిద్ధముగానున్న స్టాకునుండి లేతులు, పేపర్లు, డ్రిల్లింగ్, వెల్డింగు, కలప పని, గారేజి యంత్రములు, ప్రింటింగు యంత్రములు వగైరాలను H.M.C మీకు ఇవ్వగలరు. వాయిదాల చెల్లింపుపై యంత్రములు వెంటనే పొందుటకు ప్రారంభంలో కొంత డబ్బు తప్పకుండా చెల్లించవలెను. కావలసిన ఇతర వివరములు పొందుటకు యంత్రముల ప్రదర్శన చూచుటకు మా అందమైన షోరూమునకు దయచేయండి.

Hindustan Machine Craft, 286, Linghi Chetty Street, Madras-1.

ఇంజనీర్లు కావలెను

విదేశములనుండి దిగుమతిచేయబడినమిల్లింగ్ ప్రిసిషన్ గ్రైండింగు, హీట్ ట్రీట్‌మెంటు మిషనులుగలిగి యూరోపియనుల ఆధిపత్యములోనున్న సంస్థలో పనిచేయుటకు మెకానికల్ ఇంజనీర్లుకావలయును. అప్రెంటిస్‌షిప్ చేయుటలో డిప్లొమా చదివినది, అనుభవం, కావలసిన జీతము వగైరాలతో బాక్సు నెం. 2585, C/o ఆంధ్రపత్రిక, మద్రాసు—1 కి వ్రాయవలెను.

కావలెను

పరిశ్రమలు స్థాపించి ఉద్యోగములు కలిగించుటకు ఆసక్తి గల వనివారు కావలెను. మా టెరిలిన్ షర్టింగు, సూటింగ్, శాల్వల శాంపిల్స్‌కు వ్రాయండి. ఉచితముగా పంపెదము. Kirti Textile Mills, Ludhiana.

పాకిస్తాన్‌కు సైనికంగా తగినంత బలం

భారత్, పాకిస్తానల మధ్య శాంతికి అవసరమని అయూబ్ వాదన

న్యూఢిల్లీ, జూలై 14: భారతదేశం పీలయిన అన్ని మార్గాలనుంచి అతి నవీనమైన ఆయుధాలను సేకరించుకొంటున్నదని పాకిస్తాన్‌కు ప్రమాదకరమైనదిగా తయారవుతున్నదని, అయినా పాకిస్తాన్ విషయంలో సహాయాన్ని నిలిపి వేయాలంటూ భారతీయ నాయకులు శాయశక్తులా "పెడబొబ్బలు" పెట్టడం ప్రారంభించారని అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ నిన్న లాహోర్ స్టేషను వద్ద జరిగిన బహిరంగ సభలో ఆరోపించారు.

పాకిస్తాన్‌కు సోవియట్ ఆయుధ సహాయంపై భారత ప్రధాని యిటీవల చేసిన ప్రకటన గురించి ఆయన అన్నాదేశంగా ప్రస్తావిస్తూ, భారతీయ నాయకులు వచ్చి మోసగాండ్రని అన్నారు.

శత్రువు దురాక్రమణ పూరితమైన చర్యలకు దిగకుండా నిరోధించడానికి పాకిస్తాన్ ప్రభుత్వం నిలయిన అన్ని చర్యలను తీసుకొంటోందని ఆయన చెప్పారు.

భారత్‌లో ఇస్లామిక్ చరిత్రను గురించి ప్రస్తావిస్తూ, అవురంగజేబు కాలంనుంచి భారత్‌లో ముస్లింలను అధ్వానంగా చూస్తున్నారని, అందుచేతనే పాకిస్తాన్ ఏర్పాటును ముస్లింలు కోరవలసి వచ్చిందని ఆయన పేర్కొన్నారు.

పాకిస్తాన్‌లో ఆందోళన పూరితమైన దోరణులపట్ల నిదానం వెలిబుచ్చుతూ ఈ ఆందోళనకారుల కార్యకలాపాలను సహించబోమన్నారు.

పాకిస్తాన్‌కు రక్షణ లేకుండా వుండాలని భారతీయ నాయకులు కోరుతున్నారని శ్రీ అయూబ్‌ఖాన్ అన్నారు.

ముస్లింలీగ్ సభ్యుల సమావేశంలో శ్రీ అయూబ్‌ఖాన్ మాట్లాడుతూ, భారతదేశం ఆయుధంపై పెద్ద మొత్తాలను వెచ్చిస్తోందని, కాగా పాకిస్తాన్ ఒక తుపాకీని కొంటే గగ్గోలు పెడుతోందని ఆరోపించారు.

భారత్ నన్నిన ఉచ్చులో కొన్ని దేశాలు పడ్డాయని, అయితే భారత్, పాక్ ఉపఖండంలో తమ విధానాలను అభివృద్ధి పరచుకోవాలనుకునేవారు శాంతిపుంటేనే తాము సఫలీకృతులం కాగలమన్న విషయాన్ని గుర్తించాలని ఆయన చెప్పారు.

భారత్, పాకిస్తాన్‌ల మధ్య శాంతికి ఆయన రెండు ప్రత్యామ్నాయ షరతులను పేర్కొన్నారు. అవియిని (1) కాశ్మీర్‌లోనూ అపరిష్కృత సమస్యలను పరిష్కరించుకొనడంలో భారతీయ నాయకులు విజ్ఞతను ప్రదర్శించాలి (2) లేదా భారత దురాక్రమణను ప్రతిఘటించడానికి పాకిస్తాన్ సైనికంగా పటిష్ఠవంతంగా వుండాలి.

పాకిస్తాన్ ఎదుర్కొంటున్న సమస్యలు భారత్ సృష్టించినవేనని ఆయన అన్నారు.

గాంధీ హాస్పిటల్ వద్ద దొమ్మీ

ఒక యువకుని మృతి : ఇద్దరికి తీవ్ర గాయాలు

హైదరాబాదు, జూలై 14: ఇవేళసాయంకాలం ఇక్కడ గాంధి ఆస్పత్రి చేరువలోని రెజిమెంటల్ బజార్‌వద్ద కొంతమంది సంఘవ్యతిరేకశక్తులు, ముగ్గురు యువకులపై దాడిచేసి, ఒక ఇనుపకడ్డీతో కొట్టిన ఫలితంగా ఒక యువకుడు మృతిచెందాడు మిగిలిన ఇద్దరికి తీవ్రంగా గాయాలయినవి.

వీరు నిరుద్యోగులయిన యువకులని తెలియచేయబడింది.

గాయపడిన ఇద్దరిలో ఒకని పరిస్థితి విషమంగా ఉన్నట్టు హాస్పిటల్ వర్గాలవారు తెలియచేశారు.

ఈ దాడికి కారణం ఏమిటో వెంటనే తెలియరాలేదు. వారు పూర్వపు నేరాలతో సంబంధంఉన్నవారని పోలీసులు పేర్కొన్నారు.

పోలీసులు రాకపూర్వమే దుండగులు పారిపోయారు. వారిని పట్టుకొని అరెస్టు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని పై విషయాలు తెలియజేస్తూ ప్రతినిధి పేర్కొన్నారు.

దుష్యంతి, జూలై 14 : భారత రాష్ట్రపతి డాక్టర్ జకీర్ హుస్సేన్ నేడు తజికిస్తాన్ రాజధాని నగరమైన దుష్యంబే వచ్చారు.



జనసంఘ సమస్యల పరిశీలనకు నియమించిన పారిశ్రామిక సంఘం 5 వ సమావేశానికి ఈ నెల 10 వ తేదీన న్యూఢిల్లీలో కేంద్ర కార్మిక మంత్రి శ్రీ జైశంకర్‌లాల్ హాతి ప్రారంభోత్సవం చేశారు. ఆయనతోపాటు కుడి వైపున కూర్చున్నవారు ప్రజాశిక సంఘ సభ్యులు శ్రీ అర్. వెంకట్రామన్, కార్మిక శాఖ ఉప మంత్రి శ్రీ ఎస్. సి. జమీర్.

ఫైర్‌మన్‌ల ఆందోళన

త్వరలో పరిష్కరించాలని డా॥ టి. వి. ఎస్. విజ్ఞప్తి

విజయవాడ, జూలై 14 : ఫైర్‌మెన్లు తమ ఆందోళనను ఏ మాత్రం శాంతికి భంగం లేకుండా నిర్వహించుకోవాలి అని ఈ రోజు శాసన సభ్యులు డా. టి. వి. ఎస్. చలపతిరావు యిక్కడ హెచ్చరించారు. అంతేకాకుండా ప్రజాక్షేమాన్ని దృష్టిలో తమ ఆందోళనకు వీలైనంత త్వరగా పరిష్కారం చేసుకునేందుకు దోహదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

డా. చలపతిరావు యీ సాయంత్రం ఫైర్మన్ల సమావేశంలో ప్రసంగించారు. ఉదయం ఫైర్‌మెన్ల ప్రతినిధులతోను, డివిజనల్ సూపరింటెండెంటుతోను సంప్రదించారు.

సాయంత్రం జరిగిన సమావేశంలో శ్రీ బురాడ సీతారామయ్య అధ్యక్షత వహించారు. ఫైర్మన్ శ్రీ కృష్ణంరాజు ప్రసంగిస్తూ, ఫైర్‌మెన్లు కోరుతున్నది కేవలం చట్టాన్ని అమలు జరుపమని మాత్రమే అని స్పష్టం చేశారు. పని గంటలు రోజుకు 9 గంటలు మాత్రమే అని రైల్వేచట్టంలోనున్నా డ్యూటీలో చేరినట్లు సంతకం పెట్టినప్పటి నుండీ, డ్యూటీ విరమించినట్లు సంతకం చేసేవరకు 12 గంటలు పని చేయటానికి తాము అంగీకరిస్తున్నామని ప్రకటించారు. వరుసగా 6 రోజులు పని చేసిన తరువాత రాత్రిపూట కూడా కలుపుకొని వారానికి 30 గంటలు విశ్రాంతి కావాలనే తాము కోరుతున్నామని, 'హోవర్ టైమ్' అలవెన్సు రోజువారిగా లెక్కచేసి పరిష్కారం చేయమని, రైల్వే చట్ట నిబంధలను ఏ మాత్రం ఉల్లంఘించనప్పటికీ/తమమీద తీసుకున్న శిక్షణ చర్యలు రద్దు చేయాలని కోరారు.

అకారణంగా విజయవాడలో 5 గురు ఫైర్‌మెన్లను అరెస్టు చేశారని, వారిని వెంటనే విడిచిపెట్టవలసిందిగా వారు డా. చలపతిరావుకు విజ్ఞప్తి చేశారు.

డా. చలపతిరావు తమ ప్రసంగంలో వ్యక్తిగతంగా తమకు ఫైర్‌మెన్ల కోర్కెలు సమంజసంగా న్యాయమైనవిగానే కనిపిస్తున్నాయని, వీటిలో సంప్రదింపులు జరిగేటప్పుడు పట్టు విడుపులుండాలని, అందువల్ల ప్రజా శ్రేయస్సు దృష్ట్యా యీ సమస్య పరిష్కారానికి దోహదం చయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

శాసనసభలో యీ విషయమై చర్చ జరిగే సందర్భంలో తాము ఫైర్మెన్ల న్యాయమైన కోర్కెలను సమర్థించ గలమని హామీ యిచ్చారు. ముఖ్యమంత్రితో కూడా సంప్రదింపులు జరుపగలమని వాగ్దానం చేశారు. శ్రీ భాస్కరరావు వందన సమర్పణ చేశారు.

హైద్రాబాద్‌లో ద్రాక్ష ఉత్పత్తి పెరుగుదల

శాసనమండలిలో మంత్రి శ్రీ తిమ్మారెడ్డి వివరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 13—హైదరాబాద్‌లో ద్రాక్షపండ్ల ఉత్పత్తి పెరిగిందని వ్యవసాయ శాఖా మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి నేడు రాష్ట్ర శాసన మండలి ప్రశ్నోత్తరాల కాలంలో చెప్పారు.

శ్రీ ఎ. జోసెఫ్ ప్రశ్నకు సమాధానమిస్తూ, ద్రాక్ష తోటలు పెంచే వారికి వ్యవసాయ శాఖ ఋణాలేవీ ఇవ్వలేదని ఆయన తెలిపారు. ద్రాక్షపండ్ల ఉత్పత్తి పెరిగినందున ఎగుమతులు జరుగుతున్నాయని, 1964—65 లో 2500 టన్నులు, 1965—66 లో 5 వేల టన్నులు 1966—67 లో ఆరువేల టన్నులు ద్రాక్షపండ్లు ఎగుమతి అయినవని ఆయన వెల్లడించారు.

పెదవాగు వంతెన నిర్మాణం

ఆదిలాబాద్ జిల్లాలోని లక్సెట్టిపేట్ సిర్పూర్ తాలూకాలను పెదవాగుపై గల వంతెన నుపై వివరమైన దర్యాప్తు కొనసాగుతున్నదని వైద్య శాఖా మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు చెప్పారు.

—:o:—

ప్రపంచ సుందరి హోటిలో బ్రెజిల్ సుందరి గెలుపు

ఫ్లోరిడా, జూలై 14 : 20 సంవత్సరాల వయస్సు గల బ్రెజిల్ సుందరి కుమారి మార్జా వాస్కోని సెల్లోస్ నిన్న రాత్రి యిక్కడ ప్రపంచ సుందరిగా ఎన్నికైంది.

విజేత కిరీటాన్ని అందుకొంటున్నప్పుడు ఆమె కంటివెంట ఆనంద బాష్పాలు కురిశాయి.

ఆమెకు ప్రథమ బహుమతిగా పదివేల డాలర్ల రొక్కం, ఒక బొచ్చు కోటు, యితర బహుమతులు కాక, అమెరికాలోను, యితర ప్రాంతాలలోను 10 వేల డాలర్ల ఖర్చుతో పర్యటించే అవకాశం లభిస్తుంది.

ఆమె తర్వాతి స్థానం 21 సంవత్సరాల వయస్సు గల క్యురాకాల్ సుందరి కుమారి ఆన్ మరీ బ్రాఫీల్డ్‌కు లభించింది. ఆమెకి వెయ్యి డాలర్ల రొక్కం, దుస్తులు, బ్రెజిలియన్ పానోపాలో యాత్ర అవకాశం లభిస్తాయి.

కోసిగిన్ వార్సా రాక

సమావేశపు అధినాయక సభకు హాజరు

వార్సా, పోలెండ్, జూలై 14: సోవియట్ ప్రధాని అలెక్సీకోసిగిన్, ఇతర తూర్పు ఐరోపా రాజ్యాల నాయకులతో కలసి నేడిక్కడ అధినాయక సభలో పాల్గొన్నారు.

చెకోస్లవాకియా పరిస్థితిపట్ల కమ్యూనిస్టుల భయాందోళన ఫలితంగా ఈ అధినాయక సమావేశం ఏర్పాటు చేయబడింది.

అధినాయక సమావేశం ప్రారంభమైనట్లు పోలిష్ అధికారులు యింతవరకు అధికారయురంగా ప్రకటించలేదు.

సంస్కరణ వాదులయిన చెకోస్లవేకియన్లు, లేదా స్వతంత్ర భావాలు గల రుమేనియన్లు ఈ సభలో పాల్గొనడానికి వచ్చారో లేదో తెలియరాలేదు.

శ్రీ కొసిగిన్ మంత్రి మండలి భవనానికి రావడంవల్ల, ఆ భవనం దగ్గర 25 నల్ల కారులు నిలిచి వుండడంవల్ల అధినాయక సభ ప్రారంభమై వుంటుందని పరిశీలకులు అనుకొంటున్నారు.

పెడన పోలీసు ఎస్ ఐ అరెస్టు

అవినీతి దర్యాప్తులకు పాల్పడిన కారణంగా

బందరు, జూలై 14: ఇక్కడకు 5 మైళ్ళలోవున్న పెడనలో పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ వేములు అప్పారావును అవినీతికి పాల్పడ్డాడుకుగాను అవినీతి నిరోధకశాఖ అధికారులు నిన్నరాత్రి పట్టుకున్నారు. లంచమిచ్చినట్లు చెప్పబడుతున్న 80 రూపాయలను సబ్ ఇన్‌స్పెక్టర్ కుమారుడు ఉదయశంకర్ లాగూజేబునుండి పి. డబ్ల్యు. డి. శాఖ ఉన్నతాధికారులు సమక్షంలో స్వాధీనం చేసుకుని సబ్ ఇన్‌స్పెక్టర్‌ను, అతడి కొడుకును అరెస్టు చేసి, సాంతపూచీపై విడిచిపెట్టారు. అవినీతి నిరోధకశాఖ డి. ఎస్. పి. ఇదే శాఖకు చెందిన కృష్ణాజిల్లా ఇన్‌స్పెక్టర్ గత అయిదు రోజులుగా మారు వేషాలతో పెడనవెళ్ళి అక్కడి పరిస్థితులను పరిశీలించి వచ్చారు. అనేక రోజులుగా ఈ సబ్‌ఇన్‌స్పెక్టర్ స్టేషన్ డైరీ కూడా వ్రాయడంలేదని, గ్రామ పెరులు రూపాయి చీటి అంటించి దాఖలు చేసుకొన్న అర్జీలు సిదారణ లేకుండా డ్రాయరులో వుంచాడని తెలిసింది.

సుమారు 60 వరకు అర్జీలను సి. ఐ. డి. బృందం స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడ్డ ఇన్‌స్పెక్టర్‌కు 23 సంవత్సరాల సర్వీసువుంది. కృష్ణాజిల్లాలో పోలీసు ఆఫీసర్‌ను వలపన్ని పట్టుకోడం ఇదే ప్రథమం. పొలం తాడి చెట్లు తగాదాలో లోగడనే 20 రూపాయలు లంచం తీసుకొని, మిగిలిన 80 రూపాయలను నిర్బంధంచేస్తూ సహాయం చేయనందున హరిజనుడయిన, కోడూరి నాగయ్య, సోదరుడు వెంకయ్యలను నిన్న రాత్రి సి. ఐ. డి. అధికారులు 8 వది రూపాయల నోట్లకు రసాయనిక పదార్థాలు పూసిన ఉన్నతాధికారుల సమక్షంలో యిచ్చి వారని సబ్‌యిన్‌స్పెక్టర్ దగ్గరకు పంపారని, అంతరం మరో యిరువురు ఉన్నతాధికారుల సమక్షంలో ఈ సొమ్ము సబ్—ఇన్‌స్పెక్టర్ కుమారుని లాగూ నెడుపు జేబునుండి పోలీసు స్టేషన్ ఆవరణలోనే స్వాధీనపరచుకొన్నారని సబ్‌ఇన్‌స్పెక్టర్‌చేతిపైన, లలని కుమారుని చేతిపైనా రసాయనిక ద్రవం చల్లడంతో నీలంరంగునా మారిందని అధికారులు చెప్పారు. ఈ సొమ్ములు కూడా అధికారులు స్వాధీనపరచుకొన్నారు.

సబ్—ఇన్‌స్పెక్టర్‌కు వ్యతిరేకంగా పెడన పట్టణ పెద్దలు అనేక సంవత్సరాల నుండి సి. ఐ. డి. బృందానికి స్టేట్‌మెంట్లు యిస్తున్నారు. అవినీతి నిరోధకశాఖ డైరెక్టర్ ఎం. వి. నారాయణరావు పర్యవేక్షణలో యీ కేసు దర్యాప్తు జరుగుతోంది. (స్టా. వి.)

—:o:—

సంబియార్‌తో కేంద్రమంత్రి చర్చ

వార్త నిరాధారమని ప్రధాని కార్యాలయ ప్రతినిధి ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 14 : దక్షిణ,దక్షిణ మధ్యరైల్వేలలో పైరైమ్లు చేస్తున్న సమ్మె అంత మొందించేందుకు దక్షిణ రైల్వే ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ ఆనంద్ సంబియార్‌తో సంప్రదింపులు జరపవలసిందిగా ప్రధాన మంత్రి ఒక కాబినెట్ మంత్రిని ఆదేశించినట్లు, పత్రికలలో వచ్చిన వార్త నిరాధారమని ప్రధాని సచివాలయం ప్రతినిధి నేడు ప్రకటించారు.

ఇదిలా ఉండగా రైల్వేశాఖ ప్రతినిధి ఒకరు ఫిరోజ్‌పూరులో మాట్లాడుతూ, కొందు రైల్వేలలోను పైరైమ్లు, గైరు హాజరు సమస్యలు ఏమీ మా దగ్గర లేవని అన్నారు. అయితే నిన్నటిలో పోల్చి చూసినట్లయితే నేడు బాగున్నదని, ప్రయాణికుల రైళ్ళ సమయాలో కొంత మెరుగుదల కన్పించినదన్నారు.

శ్రీ సంబియార్ తనకు తానుగా ఉన్న సంస్థ కార్మిక శాఖా మంత్రి శ్రీ జగ్‌జీవన్ రామ్‌తో సమావేశమయి చర్చలు కలుపుకొన్నారు. సమస్యలు పరిష్కరించారు.

వైద్యవృత్తిలో అవాంఛనీయ పద్ధతుల నిర్మూలనకు కృషి

11 వ ఆంధ్రప్రదేశ్ వైద్య మహాసభ ప్రారంభిస్తూ మంత్రి నరసింహారావు ఉద్బోధ

తిరుపతి, జూలై 14 : భారతీయ వైద్య, ఆరోగ్య సర్వీసు ఏర్పాటు కానున్న తరుణంలో తత్ఫలితంగా, వైద్య వృత్తి వ్యవస్థలో రాగల మార్పుల గురించి అధిక శ్రద్ధతో పరిశీలించవలసిందిగా నేడిక్కడ 11వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య మహాసభను ప్రారంభిస్తూ, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు వైద్యులకు సూచించారు.

భారతీయ వైద్య ఆరోగ్య సర్వీసు ఏర్పాటుతో ప్రజల దృక్పథంలోను, వైద్య ఆరోగ్య సర్వీసులకు చెందిన వారిదృక్పథంలోను పెద్ద మార్పు రాగలదని తాము నిస్సంశయంగా చెప్పగలమని, వైద్య ఆరోగ్య సర్వీసులకు చెందిన సిబ్బంది కన్సల్టింగ్ ప్రాక్టీస్ చేయరాదనే నిషేధం కూడా రాబోతున్న గొప్ప మార్పులలో ఒకటని శ్రీ నరసింహారావు పేర్కొన్నారు.

ఈ మార్పు తప్పనిసరి అని గ్రహించవలసిన సమయం వచ్చిందనీ, దాన్ని వ్యతిరేకించటం గానీ, తప్పించుకొనటంగానీ చేయకుండా, విజయవంతంగా మార్పు జరిగే పద్ధతిగురించి మహాసభ పరిశీలించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

శ్రీ వేంకటేశ్వర వైద్య కళాశాలలో జరిగిన యీ సమావేశానికి మొత్తం 20 జిల్లాల నుంచి దాదాపు 200 మంది ప్రతినిధులు విచ్చేశారు.

ఆరోగ్యశాఖామంత్రి స్వయంగా రాలేకపోయినందున, ఆహ్వాన సంఘ కార్యదర్శి ప్రొఫెసర్ వేణుగోపాలరావు మంత్రి ప్రారంభోపన్యాసాన్ని చదివారు.

మన వైద్య ఆరోగ్య సర్వీసు సిబ్బంది మొత్తం మీద ప్రశంసనీయంగా వ్యవహరిస్తున్నారనీ, అయితే అక్కడక్కడ కొంత మంది అక్రమ వర్తనులు ఉండవచ్చుననీ, అట్టి వారివలనవృత్తికి రావలసిన నుంచీపేరు పాడయిపోతోందనీ శ్రీ నరసింహారావు అన్నారు.

మొత్తం ఆరోగ్య, వైద్యశాఖను నిందించే అవసరం లేదనీ, అయితే దృఢమైన గొలుసు ఉండంటే దాని దృఢత్వం అందులో అన్నిటికంటే తక్కువ దృఢత్వం కల్గిన లింకుకంటె బలీయమైనది కాజాలదని ఆయన అన్నారు. అందుకని అంతర్గతంగా ఉండే అటువంటి బలహీనతలను తొలగించటానికి, వైద్య ఆరోగ్య సర్వీసు సిబ్బందియే స్వయంగా ఒక పటిష్టమైన పద్ధతి ఆలోచించాలని ఆయన సలహా ఘోషించారు.

ప్రభుత్వం ఇందులో చేసేది కొంత వరకు మాత్రమే ప్రయోజనకరం అవుతుందనీ, అందువల్ల వృత్తి విరుద్ధమైన వర్తన, అవినీతి చర్యలకు పాల్పడే వారిని తొలగించుటకు వైద్య ఆరోగ్య సర్వీసులోనే అంతర్గతంగా సిబ్బంది ఒక ఏర్పాటు చేసుకొని కృషి చేయాలని శ్రీ నరసింహారావు విజ్ఞప్తి చేశారు.

(స్టా. వి.)

గ్రామీణ ప్రాంతం అభివృద్ధికి కృషి

రాజకీయ వేత్తలకు రాష్ట్ర గవర్నర్ సలహా

హైదరాబాద్, జూలై 14: ప్రజా నాయకులు, రాజకీయ వేత్తలు తమలో తాము తగవులాడుకొంటూ వేదికలపై కాలాన్ని వృధాచేసే బదులు గ్రామాల అభివృద్ధిపై దృష్టిని కేంద్రీకరించి అక్కడ తగినంత సంఖ్యలో వృక్షాలు పుండేటట్లు చూడడం మంచిదని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ ఖండూభాయ్ దేశాయ్ నేడిక్కడ సలహా యిచ్చారు.

నెహ్రూజాలజికల్ పార్కులో 19 వ వనమహోత్సవానికి గవర్నర్ ప్రారంభోత్సవం చేస్తూ, అటవీ భూమి ఏదికూడా వ్యవసాయానికి ఉపయోగించనీయరాదనే కృతనిశ్చయం అధికారులకు పుండాలన్నారు.

స్వాతంత్ర్యం వచ్చి 20 సంవత్సరాలయినా కూడా అటవీశాఖను ఈ నాటికీ కూడా సవతి బిడ్డగా చూడడం దురదృష్టకరమన్నారు. ఆ శాఖకు దానికి తగిన ప్రాముఖ్యాన్ని యివ్వాలని ఆయన సూచించారు. వ్యవసాయం, పారిశ్రామిక శాఖలతో సమానంగా ఆ శాఖను పరిగణించాలన్నారు.

జనాభా పెరుగుదల నిరోధానికి కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్లే, వృక్షసంపద పెంపుదలకు కూడా ప్రణాళిక ఉండాలన్నారు.

మలబార్‌లో వరదలు

మరో 5 గురి మృతి

కాలికట్, జూలై 14 : మల్బారు తీరంలో మూడు రోజుల నుంచి కురుస్తున్న భారీవర్షాల వలన వరదలకు గురి అయి, కన్ననూరు, కాలికట్ జిల్లాలలో అయిదుగురు వ్యక్తులు మృతి చెందారు.

కాలికట్ జిల్లాలో ఇంతవరకు వరదల వలన మృతి చెందినవారిసంఖ్య 14అయినది. మరో ఇద్దరు మరణించారని అనధికార వార్తలు తెలుపుతున్నాయి.

మెన్నూఘాట్ ఆనకట్టకు ప్రమాదం

పాట్నా, జూలై 14: దామోదర నదికి ఉధృతంగా వరదలు రావడంతో పాజారీ బాగ్‌జిల్లాలోని మెన్నూఘాట్ ఆనకట్టకు ప్రమాద పరిస్థితి ఏర్పడింది. అప్పుడే ఆరు చోట్ల గండిపడింది.

రాజస్థాన్, అస్సాంలలో వరదల బీభత్సం

విమానాలద్వారా ప్రజలకు ఆహారపదార్థాల చేరవేత

జైపూర్, జూలై 14: గతమూడు రోజులలో భారీ వర్షాల మూలంగా వరదలు ఉధృతంగా రావడంతో నాగోర్‌జిల్లాలోని నావన్, కఛ్‌మన్ పట్టణాలకు మిగతా రాష్ట్రంతో పూర్తిగా సంబంధాలు తెగిపోయాయి.

ఆ పట్టణాలలోని ప్రజలకు కావలసిన ఆహార పదార్థాలను విమానాలలో జారవిడువవలసినదిగా రాజస్థాన్ ప్రభుత్వం నేడు ఉత్తర్వు చేసింది.

రాష్ట్రంలో వరదల మూలంగా మరణించినవారి సంఖ్య 23కి పెరిగింది.

ప్రాథమిక అంచనాల ప్రకారం మూడు లక్షల మంది ప్రజలు వరదలకు గురిఅయ్యారు. ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా లెనిన్యూ, నీటిపారుదల, ఆర్థిక శాఖ మంత్రులు, సీనియర్ అధికారులు నేడు విమానంలో వరద ప్రాంతాలను సందర్శించి వచ్చారు. వరద పరిస్థితిని సమీక్షించేందుకు రాష్ట్ర మంత్రివర్గం జూలై 16న సమావేశమవుతుంది.

అస్సాంలో వరదల బీభత్సం

షిల్లాంగ్, జూలై 14: దక్షిణ అస్సాంలోని కచార్‌జిల్లా హైలాండ్ సబ్‌డివిజన్‌లో వరదల పరిస్థితి మరింత క్షీణించింది. వరదనీరు పొలాలు, గ్రామాలలోకి ఉరవళ్ళతో ప్రవహిస్తుండటంతో 200 వరకు పెళ్ళ ప్రాంతంలో 150 వేలమంది ప్రజలు నానా అగచాట్లు పడుతున్నారని అధికార వర్గాలవారు నేడిక్కడ తెలిపారు.

సహాయ కార్యక్రమాలు ముమ్మరంగా సాగుతున్నాయి.

హైలాకండి— లాలాఘాట్ సెక్టర్‌లో రైళ్ళ రాకపోకలను యింకా పునరుద్ధరించలేదు. పెక్కుచోట్ల రైలు మార్గం గండి పడింది. రోడ్డుప్రయాణాలకు కూడా అంతరాయం కలిగింది.

నందిగామ ఆర్ట్స్ కళాశాల

విద్యాశాఖామంత్రి శ్రీ రాఘవులుచే ప్రారంభం

నందిగామ, జూలై 14 : నందిగామలో స్థాపింపబడిన ఆర్ట్స్, సైన్స్ కాలేజీకి జూలై 12న విద్యాశాఖ మంత్రి శ్రీ టి. వి. రాఘవులు ప్రారంభోత్సవం చేశారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కాకాని వెంకటరత్నం సభకు అధ్యక్షత వహించారు. జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు కళాశాల లేబొరేటరీకి ప్రారంభోత్సవంచేశారు.

శ్రీ అడుసుమల్లి సూర్యనారాయణరావు (ఎం. ఎల్. ఎ) అతిథుల్ని సభ్యులకి పరిచయం చేశారు. కళాశాల కమిటీ గౌరవాధ్యక్షులు శ్రీ వి.ఆర్.జి.కె.ఎం.ప్రసాద్ అతిథులకు స్వాగతం చెప్పారు. శ్రీ అడుసుమల్లి సూర్యనారాయణరావు స్వాగత పత్రాల్ని సమర్పించగా, నందిగామ ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి శ్రీ జయంతి కాకుళయ్య నివేదికను చదివారు. తర్వాత కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ గుత్తికొండ శ్రీరాములు వివిధ ప్రముఖ వ్యక్తుల నుండి వచ్చిన సందేశాలను చదివారు. శ్రీ కాకాని వెంకటరత్నం ప్రసంగిస్తూ గ్రామస్థుల పూనికను కొనియాడి, కళాశాలాభివృద్ధిని కాంక్షిస్తూ ఆశీర్వదించారు. శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు విద్యాసంస్థల నిర్వహణాది విషయాల్ని విశదీకరించారు. శ్రీ ఆక్కినేని భాస్కరరావు (ఎం.ఎల్.ఎ)కూడా ప్రసంగించారు. విద్యాశాఖామాత్యులు శ్రీ టి. వి. రాఘవులు సమకాలీన విద్య విషయిక పరిస్థితులను గూర్చి, సాక్ష్యంగా మనస్సుకు నాటుకోనేటట్లు మాట్లాడారు. శరీరానికి ఆహారమిచ్చే వారికంటే, మనస్సుకి విజ్ఞానమిచ్చేవారు, ప్రజాస్వామ్య దేశ భవిష్యత్తుకి దోహదమిచ్చే ఉత్తమ పౌరుల్ని తయారు చేస్తారని వివరించి, నూతన ఉపాధ్యాయులకు, తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహించమని ఉద్బోధించారు. నిరంతరం కృషి చెయ్యడమే ప్రజాస్వామిక దేశ పురోగతికి మూలకారణమని ఆయన చెప్పారు. శ్రీ రేబాల బుచ్చిరామ శేషయ్య శ్రేష్ఠి (ఎం. ఎల్. ఎ) వందన సమర్పణ చేశారు.

భారత్-రష్యా మైత్రి పటిష్ఠం కావాలి

వరుండు తరాలవారు యిందుకు కృషి చేయగలరని రాష్ట్రపతి ఆశాభావం

టిబిలిసి, జూలై 14 : దేశాలమధ్య మైత్రిని కలకాలం నిలిచివుండేదిలా చేయవలసిన అవసరం వున్నదని భారత రాష్ట్రపతి డ

నిషిద్ధపత్రికలజాబితా

1 వ పేజీ తరువాయి

సం చర్చలో సభ్యులు చేసిన నిశిత విమర్శకు ముఖ్యమంత్రి సమాధానం తెలుపుతూ పై విధంగా పేర్కొన్నారు.

ప్రజల శ్రేయస్సు దృష్ట్యా ఒక్కొక్క వార్తాపత్రిక స్వభావం, ప్రధానం, సంధ్య, అలవాట్లను ప్రభుత్వం సమీక్షిస్తుందని ఆయన చెబుతూ ప్రభుత్వ సమీక్ష తప్పు అయితే కావచ్చునని అన్నారు.

మొదటి నుండి అనుసరింపబడుతున్న కొన్ని నిబంధనలను అనుసరించి వార్తాపత్రికలను ఆమోదింపబడిన జాబితాలో చేర్చటం జరుగుతుంది. అందుచేత యిటీవల ప్రభుత్వం తీసుకున్న చర్య ఏదో ప్రత్యేక కారణంతో తీసుకున్నదని అనుకొనరాదు. మూడు నెలల కాలపరిమితి కంటే ముందుగా సమీక్ష జరపాలని ఏ పత్రిక నుండి అయినా విజ్ఞప్తి అందితే ప్రభుత్వం ఆ విధంగా సమీక్ష జరిపి తగు నిర్ణయం గైకొన వచ్చునని కూడ సుబ్బమంత్రి అన్నారు.

"ఇటీవల అంటే 1968 జూన్‌నెలలో జనసంబంధశాఖ డైరెక్టరు ఆటుపంటి పత్రికల జాబితాను ప్రభుత్వంలోని వివిధ కార్యదర్శులకు పంపారు. ఆ కార్యదర్శులు తమలను విభాగాలకు పంపారు. అయితే ఈ పర్యవసానంలోని వాక్యాలు సమగ్రంగా లేవు. ఈ విషయంలో ప్రభుత్వం పరిశీలనలోకి తీసుకున్న అన్ని విషయాలను సూచించక, కున్నట్లుగా ఉన్నది. ప్రధానంగా వార్తాపత్రికల పేర్లు, ప్రభుత్వ కార్యదర్శులకు తెలిసే ఉద్దేశంతో పంపబడిన రహస్య పర్యవసానమైనందున, జనరల్ ప్రభుత్వం పరిశీలించనట్లు అంతరాలను ప్రస్తావించవలసిన అవసరం లేకపోయింది. కొందరు ఈ రహస్య పర్యవసానాన్ని తెలుసుకుని, దాని సమీక్షణం చేయగలిగినట్టు కనబడుతున్నది. ఈ సభలోని కొందరు గౌరవ సభ్యులకూడా ఇది అంది ఉండవచ్చు. వారికి, ఈ పర్యవసానం తెలుసుకున్నవారికి, ఇందులోని క్కున్నదైన పదాలు లోపాలు కలిగించి ఉండవచ్చు. అయితే ఈ విధ్వారా ఈ వార్తాపత్రికలను సమర్థనంబంధమైనవిగాను, మత అనైక్యతను ప్రేరేపించేవిగాను చిత్రీకరించడం ప్రభుత్వం ఉద్దేశ్యం కాదని చెప్పడం వాస్తవం కాదు. ప్రభుత్వం ఈ పత్రికలన్నింటిని మతతత్వాన్ని ప్రోత్సాహిస్తున్నవిగా నిర్ణయించలేదు. వాస్తవానికి న్యూఢిల్లీనుంచి వచ్చిన "పేట్రియాట్" పత్రిక ప్రతినిధి ఇటీవల జనసంబంధశాఖామంత్రిని కలుసుకున్నప్పుడు, "పేట్రియాట్", "లింక్" లను మతతత్వ పత్రికలుగా ప్రభుత్వనిర్ణయం తనకేమీ సంతృప్తినివ్వలేదని ఇటీవల చెప్పారు. అలాగే "ఆంధ్రజ్యోతి" తరపున కొంతమంది ఆయనను కలుసుకున్నప్పుడు కూడా, ప్రభుత్వం "ఆంధ్రజ్యోతి"ని మత తత్వ పత్రికగా చిత్రించలేదని ఆయన వారికి తెలియజేశారు. "రహస్యమా—ఇ—దస్కన్" పత్రిక యజమాని, సంపాదకుడు ఆయనను మహమ్మద్ ఏప్రిల్ చివరివారంలోగాని, మే మొదటి వారంలో గాని కలుసుకున్నప్పుడు ఆయన "రహస్యమా—ఇ—దస్కన్" పట్ల ప్రభుత్వం అధ్యాయం తెలియజేశారు. ప్రభుత్వం చర్య ఈ వార్తాపత్రిక విషయంలో పాటి స్వతంత్రగల స్వభావము, నిర్దిష్ట ప్రాయమైన లేనుకొనబడింది. ప్రభుత్వం చేసే మందుపు వాస్తవమా? కాదా? అన్న విషయంలో విధానాలు పుంటే పున్నప్పటికీ ప్రజాశ్రేయస్సుదృష్ట్యా ఒకవార్తాపత్రిక విధానం, వైఖరి, స్వభావం మందుపు చేసేహక్కు ప్రభుత్వానికి కలదు."

"ఆమోదింపబడినవార్తాపత్రికల జాబితాలో చేర్చడం, తొలగించడం జరపడంకోసం జాబితాను మూడు మాసాలకొకసారి సమీక్షించాలని కూడా ప్రభుత్వం నిర్ణయించడాన్ని గౌరవ సభ్యులు సంతృప్తితో గుర్తించగలరని ఆశిస్తున్నాను.

"సమంజసమైన కారణాలు ప్రాతిపదికగా అప్పుడప్పుడు ఈ జాబితానుంచి పత్రికలను తొలగించటం, చేర్చడం మొదటినుంచి జరుగుతూనేవున్నది గనుక యిటీవల ప్రభుత్వం గైకొన్న చర్య పరిశీలన ప్రయోజనం దృష్టిలో జరిగిందని గౌరవసభ్యులు భావించరాదు.

"ప్రభుత్వం చర్యలు యితరులు వ్యాఖ్యానిస్తున్నట్లుగా రాజకీయోద్దేశాలు గాని, మన తీర్చుకునే ఉద్దేశ్యంగాని లేవు. ముందట్లానే నేను ప్రస్తావించిన అనారోగ్యకరమైన పరిణామాలను అరికట్టడానికి, సమాజం, రాష్ట్రం నేశాల మధ్య ప్రయోజనాన్ని సాధ్యమైనంత వరకు పెంపొందింపడానికి ఈ చర్య గైకొనబడింది.

"ఈ పత్రికలు ప్రభుత్వానికి ద్వేషం లేదని ముఖ్యంగా నమ్మరని, అంటేగాక, ప్రభుత్వం ఈ జాబితాను తిరిగి పరిశీలించడానికి సిద్ధంగా వుంది.

"పైన చెప్పినట్లుగా ప్రభుత్వం మూడు నెలలకొకసారి ఈ జాబితాను సమీక్షించాలని బట్టి, ప్రభుత్వాన్ని చేస్తుంది. ఈ 19 పత్రికలు నిషేధంలోనివి ఈ మూడు నెలల వ్యవధి ముగుస్తున్నది. అందువల్ల, సమీక్షా సభలోనే అనుగుణంగా. అయితే, అలాగు మందుగానే సమీక్ష జరగాలని సిద్ధాంతపరంగా ప్రభుత్వం పరిశీలించి, ఆ సందర్భం మంచి చర్యతీసుకుంటే ఒక నిర్ణయం చేయవచ్చు"

ప్రధాన ప్రాధాన్యంగా ఇంగ్లీషులో వున్న పత్రికలు చేయబడినవి ముఖ్యమంత్రి వెలువరించిన మాట్లాడుతూ, ప్రభుత్వ విధానాలను గాని, పరిపాలనలో లోపాలను విమర్శించే పత్రికలు చేసే ముఖ్యం రాష్ట్రప్రభుత్వం ఎప్పుడూ హర్షిస్తుందని, అయితే నిర్మాణాత్మకమైన విమర్శ పత్రికలు రాష్ట్ర ప్రభుత్వం [illegible] పత్రికలు రాష్ట్ర [illegible]

శ్రీ ఎ. జయరాం,

ఆంధ్రప్రదేశ్ కొత్త ఐ. జి.

హైదరాబాదు, జూలై 15: శ్రీ ఎ. జయరాం నేడు ఐ. జి. ఎస్. అధనపు పోలీసు ఇన్స్పెక్టర్ జనరల్‌గా యిక్కడ పదవీస్వీకారం చేస్తున్నారు. ఆయన ట్రేనింగ్, సెంట్రల్, కేంద్రస్థానాలలో విద్యాభ్యాసం చేశారు.

1939లో పోలీసుశాఖలో చేరారు. తొలుత సబ్ డివిజన్‌లో కూడా పని చేశారు. 1947 అక్టోబరులో సూపరింటెండెంటు డైరెక్టరుగా నియమితులయినారు. 1956లో డిప్యూటీ డైరెక్టరుగాను, 1967 జూలైలో డైరెక్టరుగాను నియమితులయినారు. 1960 లో పోలీసు పతకాన్ని పొందారు. 1967లో రాష్ట్రపతి పోలీసు పతకాన్ని పొందారు.

—:o:—

నిషిద్ధ పత్రికల జాబితా తయారీ కారణం

ముఖ్యమంత్రి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 15: కొన్ని వార్తాపత్రికలను రాష్ట్ర ప్రభుత్వం నిషిద్ధ జాబితాలో చేర్చడానికి, శ్రీనగర్‌లో జరిగిన జాతీయ సమైక్యతా సదస్సు నిర్ణయాలను అమలు జరుపడానికి ఎలాంటి సంబంధమూ లేదని, ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు రాష్ట్ర శాసనసభలో చెప్పారు.

శ్రీ బావిశాల గోపాలకృష్ణయ్య సృష్టిప్రకటన ప్రశ్నకు సమాధానమిస్తూ, శ్రీనగర్ మహాసభ నిర్ణయాల అమలును పరిశీలించడానికి రాష్ట్రంలోని రాజకీయ, మత సాంఘికుల సమావేశ పర్చాలని ప్రభుత్వం ఆలోచించడం లేదని ఆయన తెలిపారు.

శ్రీనగర్ మహాసభ నిర్ణయాలను అమలు పరచడానికి ప్రభుత్వం చురుకుగా చర్య గైకొంటున్నదని ఆయన అన్నారు.

కొన్ని వార్తాపత్రికలను నిషిద్ధ జాబితాలో చేర్చడం, జాతీయ సమైక్యతా మండలి నిర్ణయాలను అమలు పరచటంలో భాగమా అని శ్రీ వాగిరెడ్డి అడిగారు.

దీనికి, శ్రీనగర్ మహాసభ నిర్ణయాలకు ఎలాంటి సంబంధం లేదని ముఖ్యమంత్రి చెప్పారు. 'పత్రికలు చేసే పనులకు, చెయ్యని పనులకు మాత్రమే సంబంధించినదని ఆయన అన్నారు.

కొన్ని వార్తాపత్రికలను నిషిద్ధ జాబితాలో చేర్చి పత్రికల నోరు నొక్కాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదా అని శ్రీ సి. వి. కె. రావు ప్రశ్నించారు.

ముఖ్యమంత్రి జవాబిస్తూ, పత్రికల నోరు నొక్కడమనే సమస్య లేదన్నారు. "ఏ వార్తాపత్రికనైనాసరే మూసివేయించడానికి మాకు హక్కు ఉన్నది" అని ఆయన పేర్కొన్నారు.

నిషిద్ధ జాబితాలో చేర్చడం ద్వారా ప్రభుత్వం ఆ పత్రికలకు ఆర్థికమైన సహాయం ఉపసంహరిస్తున్నదని ముఖ్యమంత్రి అన్నారు.

డబ్బు ప్రజలదని చెబుతూ, అందువల్ల తనకిష్టం వచ్చిన పత్రికలకు ఆర్థిక సహాయం యిచ్చే అర్హత ప్రభుత్వానికున్నదని శ్రీ సి. వి. కె. రావు ప్రశ్నించారు.

గుండె మార్పిడిలో సేన్ ప్రతిభ

ప్రొఫెసర్ బెర్నార్ ప్రశంస

కేపటౌన్, జులై 15: గుండె మార్పిడి శస్త్ర నిపుణుల మహాసభలో పాల్గొనడానికి వెళ్లిన భారతీయ శస్త్ర వైద్యుడు శ్రీ పి. కె. సేన్‌ను ప్రొఫెసర్ క్రిస్టియన్ బెర్నార్డ్ ఘనంగా ప్రశంసించారు.

ఆసియాలోకెల్లా మొదటి గుండెమార్పిడి చికిత్సను దాంబాయి జె.జి.ఎం. ఆస్పత్రిలో చేసిన ప్రొఫెసర్ సేన్‌కు జరిగిన సన్మానంలో శ్రీ బెర్నార్డ్ ప్రసంగిస్తూ మొదటిసారిగా ఆపరేషన్ చేసే సమయంలో శ్రీ సేన్ ఎదుర్కొన్న సమస్యలు తనకు తెలుసునని అన్నారు.

తమను భారతదేశానికి ఆహ్వానించగలరనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తంచేశారు.

—:o:—

మహారాష్ట్ర మంత్రి తీరు అటకాయింపు

నాగపూర్, జూలై 13: మహారాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి రఫీక్ జకారియా నేటి సాయంకాలం ఇక్కడ తొలి ప్రభుత్వ దంతవైద్య కళాశాలను, అనుబంధిత ప్రాంతం ప్రారంభోత్సవం చేయడానికి వెడుతుండగా నాగపూర్ వైద్య కళాశాలకు చెందిన కొందరు విద్యార్థులు ఆయన కారును అటకాయించారు.

విద్యార్థుల వైఖరిని సమర్థిస్తున్న మంత్రి వెంటనే కారులోనుంచి దిగారు. తమ యిబ్బందులను యింతవరకు తీర్చ లేదని విద్యార్థులు ఆయనను ఫిర్యాదు చేశారు.

ప్రారంభోత్సవం జరిగిన తర్వాత తన దగ్గరకు ఒక ప్రతినిధి వర్గాన్ని పంపించవలసిందిగా మంత్రి వారికి సూచించారు. విద్యార్థులు లంచమును అంగీకరించి, కారుకు అడ్డు తొలిగారు.

చెకోస్లొవాకియాలో పరిస్థితి: వార్సాలో రష్యా సహా అయిదు కమ్యూనిస్టుదేశాల చర్చలు

వార్సా, జూలై 14: సోవియట్ రష్యా, పోలెండ్, హంగరీ, బల్గేరియా, తూర్పు జర్మనీ నాయకులు భారత్ కాలమానం ప్రకారం నేటిరాత్రి 10—30 గంటలకు నేటి క్కడ తమ సమావేశం పూర్తి చేశారు.

చెకోస్లొవేకియాలో పరిస్థితి గురించి, బయటపడాని ప్రభావాన్ని గురించి, ప్రస్తుత పరిస్థితులలో తీసుకొన దగిన చర్యలను గురించి వీరు చర్చించినట్లు తెలుస్తున్నది.

వార్సాలోని పోలిష్ ప్రధానమంత్రి కార్యాలయంలో నేటి మధ్యాహ్నం ఈ సమావేశం ప్రారంభమయినట్టు తెలుస్తున్నది. అయితే దీనిని అధికార వర్గాలవారు ధృవపరచలేదు.

సోవియట్ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి బ్రెజ్నేవ్ నాయకత్వాన నిన్న ఇక్కడ వచ్చిన ఉన్నతాధికార సోవియట్ ప్రతినిధివర్గంలో చేరేందుకు రష్యన్ ప్రధాని అలెక్సీ కొసిగిన్ భారత కాలమానం ప్రకారం రాత్రి 8 గంటలకు ఇక్కడకు వచ్చారు.

శ్రీ కొసిగిన్ స్వీడన్‌లో తన అధికార పర్యటన ముగించుకొని నిన్న రాత్రి మాస్కో తిరిగి వచ్చారు.

వార్సాలోని రష్యా, పోలెండ్, హంగరీ, బల్గేరియా, తూర్పుజర్మనీ నాయకుల సమావేశం ఇంకా కొనసాగు తున్నట్టు పోలిష్ పత్రికావార్త సంస్థ పి. ఎ. పి. నేటి రాత్రి తెలియ జేసింది.

అయితే ఈ చర్చలు మళ్ళీ ప్రారంభమైనవా లేక రేపటికి వాయిదా వేశారా అన్న విషయం తెలుపలేదు.

తుంగభద్ర రిజర్వాయర్ నీటిమట్టం

తుంగభద్ర డామ్, జూలై 15: నేడు తుంగభద్ర రిజర్వాయర్ నీటిమట్టం 1608.15 అడుగులు.

ఆంధ్ర, మైసూరు సరిహద్దు వివాదం

కేంద్రానికి అఖిల ఆంధ్ర ప్రదేశ్ సరిహద్దు సంఘం విజ్ఞప్తి

హైదరాబాద్, జూలై 14: మైసూరు మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎస్. నిజలింగప్ప చేసే బెళ్గాం జిల్లాకు లోను కాకుండా ఆంధ్రప్రదేశ్, మైసూరు రాష్ట్రాలమధ్య సరిహద్దు వివాదాల గురించి ఒక నిర్ణయమునకు రావలసిందిగా కేంద్ర ప్రభుత్వానికి అఖిలఆంధ్రప్రదేశ్ సరిహద్దు సంఘం విజ్ఞప్తి చేసింది.

ఇటీవల శ్రీనగర్ సమావేశంలో రాష్ట్రాల మధ్య సరిహద్దు వివాదాల విషయంలో ప్రతివాది పక్షమైన ప్రతివాదికి అనుసరించాలని జాతీయ సమైక్యతా మండలి చేసిన నిర్ణయాన్ని అఖిల ఆంధ్రప్రదేశ్ సరిహద్దు సంఘం నేడు పత్రికలకు విడుదల చేసిన తీర్మానంలో బహిరంగపరిచింది.

నంబియార్ కేసు

(1 వ పేజీ తరువాయి

తన అధికారాన్ని దుర్వినియోగపరచడంద్వారా విపరీతమైన ఆస్తిని సంపాదించాడని, తమ అధికార విధుల నిర్వహణకు రాసుకలు తీసుకొనే వారని, ఆయన అదాయానికి ఆస్తికి సంబంధం లేకుండా ఉన్నదని ముఖ్యమంత్రి చెప్పారు. నిగతా ఇద్దరు పోలీసు అధికారులపైన ఉన్నటి లంచగొండితనం ఆరోపణలున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ కోరికపై ఈ పోలీసు అధికారులపై కేంద్ర నేర పరిశోధకశాఖ దర్యాప్తు చేస్తున్నదని కూడా ఆయన తెలిపారు.

నిండుకుండ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 15: ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, శాసన మండలి సూచన అధ్యక్షులు శ్రీ పీడతల రంగారెడ్డి, మితభాషి అవడమే కాకుండా, నిండుకుండ అని అన్నారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి, శ్రీ రంగారెడ్డిని నిండుకుండలని అన్నారని, అందువల్ల ఆ కుండకు ఒక పూవు పూసి అందులోని పాలు లొట్టికేట్టు చేయడానికి తాము యత్నించినా, సూచనానికి పేరు పడ్డ అధ్యక్షులు ఆగ్రహించరాదని శ్రీ కూర్మావార్యులు విన్నవించారు.

ఆ కుండకు కదపడానికి యత్నించితే యత్నించారుగాని, కుండ పగలకుండా మాత్రం చూడండి అని అధ్యక్షులు శ్రీ పీడతల రంగారెడ్డి అన్నారు.

సెప్టెంబరు 11 న ఒకరోజు సమ్మె

రక్షణశాఖ సివిలియన్ ఉద్యోగులకు పిలుపు

న్యూఢిల్లీ, జూలై 14: సెప్టెంబరు 11వ తేదీన రక్షణశాఖ సివిలియన్ ఉద్యోగుల లాంచన ప్రాయమైన సమ్మెకు అదేశం యివ్వాలని అఖిలభారత రక్షణ ఉద్యోగుల సమన్వయకార్యవర్గం నేడు నిర్ణయించింది.

కనీస వేతనాలు, జీవన వ్యయం పెరుగుదలకు పరిహారం చెల్లింపు, జీతంతో కరువు భత్యం కలిపి వేయటం మొదలైన కొర్కెలకు పరిష్కారంగా ఈ సమ్మె జరపాలని నిర్ణయించారు.

అఖిలభారత ప్రభుత్వ ఉద్యోగులసంఘంతో సమైక్యత ప్రకటించేందుకు ఆగస్టు 8న తేదీన ప్రదర్శన జరుపుటకు కూడా కార్యవర్గం నిర్ణయించింది.

కార్యవర్గం సమావేశానికి పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎస్. ఎమ్. బెనర్జీ అధ్యక్షత వహించారు.

రాజస్థాన్ వరదల్లో 37 మంది మృతి

—రైలు-రోడ్డు మార్గాలు విచ్ఛిన్నం

జైపూర్, జులై 15: రుస్‌రుస్ జిల్లాలోని కేత్రి పట్టణ సమీపాన భారీ వర్షాలమూలంగా వచ్చిన వరదలలో నిన్న 14 మంది ప్రాణాలు కోల్పోయినట్లు ఇక్కడ అధికార రీత్యా అందిన సమాచారం తెలుపుతోంది.

దానితో సికార్— రుస్‌రుస్, నాగోర్ జిల్లాలలో వరదలవల్ల మరణించినవారి సంఖ్య 37కు పెరిగింది.

కేత్రి పట్టణంలో నిన్న కురిసిన కుంభవృష్టివల్ల వచ్చిన వరదలలో 14 మంది మునిగి పోయారు. వారిలో 12 మంది శవాలు దొరికాయి.

భారీ వర్షాల మూలంగా గత రెండు రోజులుగా కేత్రి పట్టణంలో కమ్యూనికేషన్ సదుపాయాలు విచ్ఛిన్న మయ్యాయి. ఈ ఉదయమే ఆ పట్టణ పరిస్థితులను తెలుసుకునే వీలు కలిగింది.

రుస్‌రుస్ జిల్లాలోని మండవాలో నిన్న ఒక ఇళ్లుకూలి ఒక వ్యక్తి మరణించాడు.

సైనికులు హెలికాప్టరులాంచీల సహాయంతో వరద వీడిన ప్రాంతాలలోని జనాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు.

కుచమన్ పట్టణాన్ని రక్షించేందుకు జోధపూర్ నది వరదనీటిని దీద్వారా పైపు మళ్లించటం జరిగిందని, అయితే పులేరా—జోధ్‌పూర్ మార్గంలో రైలు, రోడ్డురవాణా సదుపాయాలు ఇంకా విచ్ఛిన్నమయ్యే ఉన్నాయని అధికార వర్గాలవారు తెల్పారు.

జోధ్‌పూర్—పులేరా మార్గంలో ఖాద్రియా మిఠారీ స్టేషన్లమధ్య ఐదు నుండి ఏడు అడుగుల నీరు ప్రవహిస్తోంది.

కచ్ అవార్డు

గుజరాత్ హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టుకు అప్పీల్

న్యూఢిల్లీ, జులై 15: కచ్ ట్రిబ్యునల్ తీర్పును సవాల్‌చేస్తూ అహ్మదాబాద్ న్యాయవాది శ్రీ మగన్‌భాయ్ ఈశ్వర్‌భాయ్ పటేల్ పెట్టుకున్న రిట్ దరఖాస్తును కొట్టివేస్తూ గుజరాత్ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై అప్పీలు చేయడానికి సుప్రీంకోర్టు అయనకు ప్రత్యేక అనుమతి ఇచ్చింది.

దరఖాస్తుదారుల తరపున శ్రీ పురుషోత్తం దాస్ త్రికందిదాస్, శ్రీ జి.ఎస్.ప్రేమ్ వాదిస్తూ, తనకు అధికారం లేని ప్రాంతంపై ట్రిబ్యునల్ తీర్పు ఇచ్చిందన్నారు. తగిన చట్టబద్ధమైన అధికారం లేకుండా భారతప్రభుత్వం ఈ వివాదాన్ని అంతర్జాతీయ న్యాయస్థానానికి నివేదించడంవల్ల ఈ తీర్పు చెల్లదన్నారు.

ఇది రాజ్యాంగ బద్ధమైన పద్ధతి కాదని, సౌరాష్ట్రప్రదేశ్ రాష్ట్రానికి, భరత్‌సింగ్‌కు సంబంధించిన కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును విరుద్ధమనికూడా వారు అన్నారు. పొరుగు సార్వభౌమ హక్కులకు భంగం కలుగజేసే ఎలాంటి విషయాన్ని అయినా, చట్టబద్ధమైన అధికారం లేనిదే ప్రభుత్వం దానిని నివేదించే వీలు లేదని చెబుతూ ఈ కేసులో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది రాజ్యాంగం 73వ అధికరణ ప్రకారము తమకే అధికారం ఉన్నదన్న ప్రభుత్వం వాదనను అంగీకరించే వీలులేదన్నాడు.

హైకోర్టు తీర్పుపై అప్పీలు చేయడానికి ప్రధాన న్యాయమూర్తి శ్రీ హిదయతుల్లా అనుమతి ఇచ్చారు.

ఎందులకో ప్రేమకానుక! ఇదిగో నిజమైనట్టి ప్రతిఫలము!!

జీవన్‌టోన్ సేవించుటకు ఆరంభించి ఎక్కువ లాభమును, మిక్కిలి ఎక్కువ బరువును, శక్తియు పొందినటువంటి ప్రేమికుల ప్రశంసలు ప్రోగులు.. వేలకొలది ఉత్తరములు ప్రతిదినము పొందియు కాని అన్నిటిని ఇక్కడ ఇచ్చుటకు వీలులేక కొన్ని ఉత్తరములను మాత్రము మీ ముందు పెట్టుచున్నాము. మిగిలిన ఉత్తరములను ప్రాసినవారికిని, మా స్నేహితులకును కృతజ్ఞతలు.

ఒక డబ్బా మందు సేవించియు, దానివల్ల ఏ లాభమును పొందలేదు. అందువల్లనే తిరిగి ఉత్తరము వ్రాయుచున్నాను. మీ ఉత్తరము ప్రకారము 7 డబ్బాలు సేవించితిని. ఇప్పుడు నాకు మంచి ఆరోగ్యమును, బరువును చేకూరినది. 99 పౌండ్లు వుండిన నా బరువు ఇప్పుడు 130 అయినది. మీరు చెప్పినప్రకారము ఫోటోను పంపించెదను. డానన్, 17, సిబ్బుపీడి, బొంబాయి—20.

డాక్టర్ సార్, నేను 6 డబ్బాలు వేరొక మందుకొని సేవించితిని. కాని ఏ లాభమును పొందలేదు. నా స్నేహితుడు చెప్పినప్రకారము 'జీవన్‌టోన్' సేవించుటకుఆరంభించితిని. 4 డబ్బాలు సేవించినవెంటనే 27 పౌనులు అధికమైనది. ఇంకను ఎక్కువబరువు కావలెను. అందువలన ఇంకను 3 డబ్బాలు కావలెను. పంపవలయును. (వి. పి. పి. మూలముగా) సి. పి. పాల్, 27, మేదారీధి, కలకత్తా—19.

మేనేజర్ సార్, 1000 రూపాయల బహుమానమును, చిత్రములో నటించుటకు అవకాశమును దొరకును—మా యొక్క మందును ఉపయోగించినయెడల—అని పత్రికలో చూచి ఆరోగ్యమును, అధిక బరువును, సినిమాలో నటించుటకు మంచి అవకాశమును దొరుకునని ఆశతో మేము అందరముచేరి 10 డబ్బాల మందును తెప్పించితిమి. మేము ముగ్గురు స్నేహితులము సేవించియు లాభము ఏమియు దొరకలేదు. తిరిగి ఆ మందు 10 డబ్బాలు సేవించియు దానివల్ల దేహము మిక్కిలి బలహీనమైపోయినది. మాకు ముందుగనే తెలుసు. 'జీవన్‌టోనును' సేవించినయెడల తటాలున శరీరము లావు అగునని. ఆదేవిధముగానే ఆ మందు అని తలచి సేవించితిమి. కాని ఏమారిపోయితిమి. మేము దానిలరువాలోనే నమ్మకమైన మందు జీవన్‌టోన్ అని తెలుసుకొని జీవన్‌టోనును సేవించుటకు ఆరంభించితిమి. జీవన్‌టోను కంపెనీ ప్రచురణను బట్టి 6 డబ్బాలు సేవిస్తే, 8 డబ్బాలు నా స్నేహితులును, సేవించితిమి. వారు చెప్పినట్టుగను, పటములో చూచినట్టుగను తటాలున శరీరము లావైనది. కావలసిన బరువును అభివృద్ధి పొందినది. ఇప్పుడు ఒక చిత్రమును తయారుచేయుటకు మిగుల కృతజ్ఞతలు. పాలఘాట్ కంపెనీ చెప్పినట్టుల 1000 రూ. అవసరములేదు. దాని నిజంగా మీరుతీయుచిత్రములో నటించుటకు అవకాశము దొరికినందుకు కృతజ్ఞతలు. పి. సుబ్బయ్య, 132, వెంగోట్టై.

అయ్యా వైద్యుడా, నా స్నేహితులును చాలగా కాల బలహీనులుగా వుండిరి. జీవన్‌టోనును వదలక సేవించుటవలన కలిగిన లాభమునే వారు గుర్తుపట్టుటకే వెరియుచేనంతగా మిక్కిలి లావుగా పెరిగిపోయినారు. ఆట్లే నాకును జరుగవలెనని ఆశతో ఒక డబ్బా కొని సేవించి ఏ లాభమును యివ్వలేదు. వారికిని ఏ లాభమును దొరకలేదు. 5 డబ్బాలు వదలక సేవించుటవలనే దేహము కొంచెము లావు అయినది. నా స్నేహితులు 8 డబ్బాలు సేవించిన వెంటనే శరీరము బాగుగా లావైనది. అదే మాదిరిగా నాకును 3 డబ్బాలు పంపవలసినది. సి. ఎం. మత్తాయి, మధుర.

ప్రియమైన డాక్టరునకు, మీరు చెప్పినప్రకారము ఫోటో పంపియున్నాను. నేను 9 డబ్బాల మందు సేవించితిని. మొట్టమొదట 2 డబ్బాలు సేవించినవెంటనే ఫలము లభించలేదు. అప్పుడు కొంతమంది చెప్పినట్లు వదలక సేవించుటవలన మంచి బరువు లభించినది. 38 పౌనులు అధికబరువును లభించినది. ఫోటోను పత్రికలో ప్రచురించుటకు నా పూర్ణసమ్మతము. పి. ఎం. సుందరం, శివలింగపురం, కోయ.

వైద్యులగారికి, నా స్నేహితులు మీ యొక్క జీవన్‌టోనును సేవించి, అనుభవించి, అదేమాదిరిగానే నాకును వారివలె లావును, బరువును లభించిన మంచిది. జీవన్‌టోనును సేవించి మిక్కిలి అధికమైన లావును పొందిన వారినిచూచి, తరువాత ఖుషించనుంటిని. అదే మాదిరిగ నా స్నేహితులకు లభించినది. వారికి దొరికిన మాదిరిగా అధికమైన బరువును, లావును నాకు దొరికిన మంచిది. అందువలన వెంటనే 4 డబ్బాలు వి. పి. పి. మూలముగా పంపవలయును. రు 10—00 దినితో అర్డ్యాప్రుగా పంపియున్నాను. ఎం. శివం, మేరైన్ డ్రైవ్, బొంబాయి.

సార్, నాకు మందుగా పసుపు పిత్తము పట్టియుండినది. వాటిద్వారా కుటుంబ డాక్టరు సరిచేసినారు. కాని దేహము మిక్కిలి బలహీనమైనది. నా శరీరపుబరువు 72 పౌనులుగా వుండినది. నా కుటుంబ డాక్టరు జీవన్‌టోనును వదలక సేవించుమని చెప్పిరి. అదే మాదిరిగా 7 డబ్బాలు జీవన్‌టోనును వదలక సేవించితిని. ఇప్పుడు 109 పౌనుల బరువువున్నాను. మంచి ఆరోగ్యముగల వున్నాను. ఇప్పుడు సేవించుటకు డాక్టరు ఆపివేయమని చెప్పినారు. మీరు చెప్పినట్టు దినితో నా ఫోటోను పంపియున్నాను. జడ్. బార్జి, 7/32, రిచ్ మవుంటవును, బెంగుళూరు.

సార్, 5 డబ్బాల మందు సేవించియున్నది. కాని నేను తలచిన విధముగా 150 పౌనుల బరువు రాలేదు. 23 పౌనులు మాత్రమే అదియున్నది. ఇంకను నాకు 18 పౌనులు కావలెను. వెంటనే 2 డబ్బాలు వి. పి. పి. మూలముగా పంపవలెను. రవిశుహూర్, బోర్డుస్కూల్, అండమాన్.

వైద్యుడుగారు, నేను జీవన్‌టోనును సేవింప తలచి 3 మాసములు అయినది. కాని నా స్నేహితులు చెప్పినట్లు వేరొక మందు ఉపయోగించి చూచితిని. అందువలన లాభమేమియు దొరకలేదు. వదలక జీవన్‌టోనును సేవింప ఆరంభించితిని. 2 డబ్బాలు మాత్రమే సేవించిన వెంటనే 15 పౌనుల బరువు అధికమైనది. వెంటనే నా స్నేహితులకును చేరి 10 డబ్బాలు టి. వి. యస్. రారీ మూలముగా పంపవలసినది. ఎం. డేవిడ్, Opp. చర్చ్, మండియా, మైసూర్ స్టేట్.

డాక్టరునకు, 2 సీసాల మందు దొరికినది. కాని 2 సీసాలు విరిగి పోయినవి. వెంటనే 2 డబ్బాలు పంపవలెయును. ఇప్పుడు నేను 6 వ సీసాలో సేవించుచున్నాను. నాకు 32 పౌనుల బరువు మాత్రమే అధికరించింది. ఇంకను అధిక బరువు కావలెను. మైన చెప్పినట్లు 2 డబ్బాలు వెంటనే పంపవలెయును. సి. మహమ్మదుపట్టి, అత్తిం బావా సమీపము, తిరుచెంగాడి, సేలం.



సేవించుటకు పూర్వము

డాక్టరుగారు

రెండు వెలల క్రితము జబ్బు చేసినది. నాలుగు సీసాలు "జీవన్‌టోన్" సేవించగానే జబ్బు నయమైనది. నాలుగు సీసాలు సేవించిన వెంటనే 23 పౌనులు తూకము వచ్చినది. ఇంకా శరీరపుష్టి అవసరము. తిరిగి 5 సీసాలు సేవించి, మొదలు 110 పౌనులు తూకము ఉన్నది, యిప్పుడు 168 పౌనులు తూకము వచ్చినది. నా ఫోటో పంపుతున్నాను. అది పత్రికలలో వేయుటకు నా పూర్తి అంగీకారము ఉన్నది. ఫోటో ఖర్చు మీరుపంపవలెను.

జి. పి. సుబ్బారావు, కోదంబాకము.



70 దినముల తరువాత

జీవన్‌టోన్ లాభములు ఎంత మంచి ఆహారము భుజించినప్పటికిని శరీరములో చర్మముపట్టుకపోయినను, పెరుగుదల లేనప్పటికిని, అజీర్ణము, అజీర్తి, ఆకలి లేగినటు, యౌవనము నిడివి ముసలితనమగా కనుపించుట, శరీరము చెడుట, స్త్రీపా లప్పుట, మొదలగు వానికి "జీవన్ టోనును" సేవించి మంచి ఫలమును పొందవచ్చును. 'జీవన్‌టోనును' కొన్ని దినములు సేవించుచున్నయెడల చాల త్వరలో లావును, బరువును, మంచి పుష్టియు దొరకుట నిశ్చయము. కొంతమంది చెప్పునట్లుగా అన్నిరకముల వ్యాధులకు ఇది పనికిరాదు. జీవన్‌టోనును సేవించు దినములలో కొంచెము దేహపరిశ్రమ చేయుట అవశ్యము. అవిధముగా చేయకపోయినయెడల అనవసరముగా లావగును. కావలసిన బరువును, లావును దొరికిన వెంటనే సేవించుట అవసరము. లావును, బరువును పుష్టివారు దీనిని సేవించకుండుట మంచిది. అనేక మందులు ఉపయోగించియు ఫలము పొందలేనివారు ఒకసారి జీవన్‌టోనును ఉపయోగించండి. 454 గ్రాముల వెల రూ. 10/-

పురుషులు మాత్రము సేవించవలసిన మ

గంటల పంచాంగం

శ్రీ కీలకనామ సం. ఆషాఢ బహుళ నవమి : 1968 సం. జూలై 16 మంగళవారం
మంగ : నవమి : రా. 1.48, ఉ. భా. : వ. 9.42, వర్జ్యం : రా.10.47 మొదలు 12.32 వరకు.

1968 సం. జూలై 17 బుధవారం
బుధ : అష్టమి : రా. 3.42, రేవతి వ. 11.53, వర్జ్యం : లేదు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకుమికి
పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్.
మహాభారతము.

శ్రీ కీలకనామ సం. ఆషాఢ బహుళ నవమి : మంగళవారం

పార్టీ మార్పిడుల సమస్య పై ఆలోచనలు

క్రిందటి జనరల్ ఎన్నికల అనంతరం భారతదేశం రాజకీయాలలో ఒక క్రొత్త పద్ధతి అవతరించింది. అది పార్టీల మార్పిడి పద్ధతి. అంటే ఒక పార్టీ టిక్కెట్టు మీద ఎన్నికై వచ్చి, ఆ అనంతరం ఆ పార్టీ నుంచి మారడం. విచిత్రం ఏమంటే ఈ పార్టీలు మారిన వారు ఇంకో ఏదో రాజకీయ పక్షంలో చేరిన పద్ధతి అంత ఎక్కువగా కన్పించదు. చాలా చోట్ల పార్టీ మారిన వారు, వేరే పార్టీలుగా ఏర్పడి, ఇతర రాజకీయ పక్షాలతో కలసి, సంయుక్త విధాయక దళాలుగా ఏర్పడటం అధికంగా కన్పించింది. వీరిలో కొందరు అధికార వ్యామోహంతో అట్లా పార్టీ మారి ఉండవచ్చు. కాని అందరూ అట్లానే మారారని భారంబాట మీద ఆరోపణ చేయలేము. కాని ఇప్పుడు ఈ పార్టీ మార్పిడుల వ్యవహారంపై జరుగుతున్న ఆలోచనలు, ఆ పద్ధతిని అరికట్టడానికి ఆలోచింపబడుతున్న ప్రక్రియలను చూస్తే, ఇప్పట పార్టీ మార్పిడులకు, అధికార వ్యామోహం ఒక్కటే ప్రధాన కారణం అయినట్లు ముఖ్యంగా భావింపబడుతున్నది.

ఇంతకూ ఈ పార్టీ మార్పిడుల సమస్య ఒక్క కాంగ్రెసు పార్టీకి బాధాకరమైనంతగా మరి ఒకరికి బాధాకరమైనదని చెప్పలేము. సంయుక్త విధాయక దళాలు వున్నాయంటే వానిని ఏ రాజకీయ పక్షంగా గుర్తించడం సాధ్యం కాదు కనుక, కాంగ్రెసు స్థానే అధికారంలోకి రావడం నిమిత్తం బలంలేని బసూ రాజకీయ పక్షాల కూడికల వల్ల అని ఏర్పడుతూ వచ్చాయి గనుక ఆ విధాయక దళాలలో నుంచి ఒకరు బయటికి వచ్చినా నిల్చినా, అది విధాయక దళాలు తమలో తాము సర్దుబాటు చేసుకోలేక కారణం వల్ల ఏర్పడిన పరిస్థితిగానే భావింపవలసి ఉంటుంది.

ఇట్లా చూచినట్లయితే ఈ పార్టీ మార్పిడుల బాధ కాంగ్రెసుకు ఉన్నంతగా ఇతర పార్టీలకు లేదని తేలుతుంది. అంతేగాక, ఏ పార్టీ మారినవచ్చిన వారితో చేతులు కలిపి, ప్రభుత్వాలను నెలకొల్పడానికి ఇతర పార్టీలు అంగీకరించకపోయినప్పుడు ఈ మార్పిడులకు ప్రయోజనం లేకుండా పోతుంది కనుక, ఇప్పట ఈ పార్టీ మారి ఏ పెద్ద సమస్య అయిపోవడానికి, ఆ పార్టీ మారిన వారితివ్వ ఎంతవున్నదో, వారిని దగ్గరకు చేరదీసిన వారిది కూడా అంతా వున్నది. ఒక విధంగా చూస్తే ఇప్పట ఒక విధమైన అధికార వ్యామోహం, కాంగ్రెస్ అంటే ఆపార్టీలో వారికి కలిగిన విసుగు ప్రతిపక్షాలు ఒక రాజకీయ సిద్ధాంతంగా రూపొందించిన కాంగ్రెస్ వ్యతిరేకత అన్నీ కలసి, ఈ మార్పిడులకు ప్రోద్బలకాలైనట్లు చెప్పవలసి ఉంటుంది, అంగా ఇప్పట మడి కట్టుకున్నవారు ఎవ్వరూ లేరని అర్థం.

ఇటువంటి పరిస్థితిలో మంత్రి వర్గాలలోని మంత్రుల సంఖ్యకు గరిష్ట పరిమితులు మొదలైనవి నిర్ణయించడం మూలంగానే ప్రధాన మంత్రులు, ముఖ్య మంత్రులు ఎగువ సభలోని వారుకారాదన్న సిఫార్సులనువివరించడంలోనూ అర్థంకన్పించదు. ఒకచోట ఒక పార్టీని అధికారంలో నుంచి వడగొట్టాలని అనుకున్నప్పుడు ఆ అధికారంలో ఉన్న పార్టీ నుంచి కొందరు మారి ఇవతలకు వచ్చినప్పుడు వారితోనే అవతలి పార్టీలో మైనారిటీ ప్రభుత్వం ఏర్పడేట్లు చూచుకొని నాటకం అంతా ఆడవచ్చు. పైగా ఈ సమస్యకు ప్రధాన మంత్రి ఏ సభలో సభ్యుడు ముఖ్యమంత్రులు ఏ సభలోని వారు అన్నదానికి, ఈ మార్పిడి వ్యవహారాలకు సంబంధం ఉన్నదని, అనడం కూడా బాగదు.

అందువల్ల ఇప్పట ఉన్నత స్థాయి సంఘం చేసిన నిర్ణయాలు అసలు ప్రశ్నకు సమాధానంగా ఎంతమాత్రమూ కన్పించడం లేదు. శ్రీ ఎన్. జి. రంగా వంటివారు, అవకాశవాదం ప్రాతిపదికను పార్టీ మారిన వారిని అభిశంసించే పద్ధతి సూచించినా, అది కూడ ఉచితమైన, శక్తివంతమైన పద్ధతిగా తోచదు.

ఈ సందర్భంలో ఈ సంఘం తాలూకు న్యాయశాస్త్ర నిపుణులు చేసి ఉన్న కొన్ని సూచనలను, ముఖ్యంగా గమనించ తగి ఉంది. ఒకవారి ఒక పార్టీ టిక్కెట్టుమీద శాసనసభకు గానిపార్లమెంటుకుగానిఎన్నికై వచ్చిన వారు సడమధ్యంలో ఆ పార్టీ మారినట్లయితే వారి సభ్యత్వం రద్దయి పోయే ఏర్పాటునుగురించి ఆ న్యాయశాస్త్ర నిపుణులు సూచించి ఉన్నారు. ఇందుకోసం ప్రజా ప్రాతినిధ్య చట్టాన్ని సవరించాలని కూడా వారు భావించారు. ఇప్పుడు ఈ పార్టీ మార్పిడులను నిరోధించడానికి జరుగుతున్న ఆలోచనలలో, చేయబడుతున్న నిర్ణయాలలో, ప్రధానంగా చేర్చబడవలసిన అంశం ఇది. మంత్రివర్గం సంఖ్యా గరిష్టాది పరిమితుల నిర్ణయం వల్ల, అధికార వ్యామోహపు కుమ్ములాటలు ఇంకా పొంది తరం అవుతాయేగాని తగ్గవు. వాటి విస్తృతి తగ్గి లోతు అధికం అవుతుంది. అందువల్ల ఇప్పట ఉపశమన వైద్యం పద్ధతి ఆలోచనలు గాక, గట్టి వైద్యాన్ని తలపెట్టవలసి ఉంది. అది పార్టీ మారడంతో సభ్యత్వం రద్దు అయిపోయేట్లు చేయడం అన్న పద్ధతివల్లనే సాధ్యం కావచ్చు.

లేదా రాజకీయ పక్షాలు తమ నీతి పద్ధతిని పెంచుకొని, పార్టీ మారవచ్చిన వారి పాత్రతో, ప్రత్యామ్నాయ ప్రభుత్వాలను ఏర్పాటు చేయవచ్చునే, దిలాసాలను ఎదురుకొని ఆ పద్ధతిని ఒక కట్టడిగా పెట్టుకొని వ్యవహరించగలగాలి. గత జనరల్ ఎన్నికల అనంతరం నుంచి దేశంలో ఈ సమయంలో నడిచిన చరిత్రను చూచినా, ఇదే మంచి పద్ధతిగా తోస్తుంది. అంతేకాన్నా, ఏ ఇతరమైన పద్ధతిని అనుసరించినా అందువల్ల పెద్ద చెప్పుకోదగిన ప్రయోజనం లేదు.

శాసన మండలి నూతన అధ్యక్షులు

(1 వ పేజీ తరువాయి)

టటువంటి శక్తిని భగవంతుడు ప్రసాదించాలని ఆయన కోరారు. శ్రీ మాడపాటి హనుమంతరావు, శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య ఏర్పరచిన, ఉన్నత సంప్రదాయాలను దృష్టిలో ఉంచుకోవాలని విన్నవించారు.

ప్రతిపక్ష సభ్యులు, నాయకులు చక్కని సహకారమిచ్చి తోడ్పడగలరని రామ ఆశిస్తున్నామని, వారి నిర్మాణాత్మకమైన సూచనలు విమర్శనంతో, ప్రభుత్వం తన నిధానాలనుకూడా సరిదిద్దుకోవడానికి సిద్ధంగా ఉన్నదని ఆయన అన్నారు.

పదవీవిరమణ చేసిన శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, శ్రీ రంగారెడ్డిలో తమకుగల పరిచయాన్ని, వారి గుణగణాలను ప్రశంసిస్తూ వారు ఈ సభ గౌరవాన్ని ఇనుమడింపజేయగలరనే ఆకాంక్షను వ్యక్తంచేశారు. ఇంతకాలం తమతో సహకరించిన ప్రభుత్వ, ప్రతిపక్ష సభ్యులకు, ఉపాధ్యక్షులకు కార్యదర్శికి, సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు.

శ్రీ వి.వి. రామారావు మాట్లాడుతూ, తమ ప్రతిపక్ష నాయకత్వంకూడా పోయి, కొత్త ప్రతిపక్ష నాయకులు వస్తున్నారని, సంఖ్యాబలం లేని ప్రతిపక్షానికి అధ్యక్షులు కొంత ప్రోత్సాహపిస్తూ, అవసరమైనప్పుడు ప్రభుత్వానికి హెచ్చరిక చేస్తూ, ఈ సభ అంటే ఉన్న ఉపేక్షా భావాన్ని తొలగించడానికి యత్నిస్తూ, పార్టీ సభ్యత్వానికి రాజీనామా ఇచ్చి సాంప్రదాయాన్ని కాపాడమని, యువకుడైన అధ్యక్షుని కాలంలో సభా గౌరవం ఇనుమడింపగలదనే ఆకాంక్షను వెల్లడించారు.

శ్రీ పైడా వెంకటనారాయణ అధ్యక్షులను అభినందిస్తూ, ప్రతిపక్షం ఎడ తగు తీరదాన్ని వెల్లడించమని కోరారు.

శ్రీ వై.వి. కృష్ణారావు (కమ్యూ) మాట్లాడుతూ, శ్రీ సంజీవరెడ్డిగారి ఒరవడిలో కొత్త అధ్యక్షుడు పార్టీనుంచి రాజీనామా ఇచ్చి ఈ సభకు ఒక విశిష్ట స్థానాన్ని అన్నివిధాలా కల్పించమని కోరారు.

శ్రీయుతులు వై.సి. రంగారెడ్డి, ఎం.ఆర్. శ్యామారావు, అప్పిరెడ్డి, టోపన్, జె. ముత్తారెడ్డి, కొల్లూరు కోటేశ్వరరావు, బి. రామరెడ్డి, ఎన్.టి.వి.వి. కూర్మారావులు, దివి కొండయ్య, బి. నాగభూషణం, కె. లోకయ్య, ఎస్.ఎం.కె. బియ్యబానీ ప్రభృతులు నూతన అధ్యక్షులను అభినందిస్తూ, పూర్వ అధ్యక్షులు శ్రీ బ్రహ్మయ్య సేవలను ప్రస్తుతిస్తూ మాట్లాడారు.

శ్రీ పిడతల రంగారెడ్డి మాట్లాడుతూ, తాము ఇంతవరకూ నిర్వహించిన పదవులన్నింటికంటే, ఇది అత్యుత్తమ స్థానంగా పరిగణిస్తున్నామని, ఉత్తమ సాంప్రదాయాలను నిలబెట్టడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని, ఈ గురుతరమైన బాధ్యతను తాము నిర్వర్తించడానికి భగవంతుడు తమకు శక్తియుక్తులను ఇవ్వగలడని ఆశిస్తున్నామని అన్నారు.

అంతకుపూర్వం వరకు మంత్రిగా వుండి సభాపతి అవడంతోనే శ్రీ సంజీవరెడ్డి ఉన్నత సాంప్రదాయాలను నెలకొల్పుతున్నారనే లభిప్రాయం సృష్టించినప్పుడు, ఎన్నార్లకైతమో మంత్రి అయినతాము నిష్పక్షికంగా వ్యవహరిస్తామనడంలో ఎట్టి సందేహం ఉండనక్కరలేదు అని చెప్పారు.

నూతన అధ్యక్షుని జీవిత సంగ్రహం

శ్రీ పిడతల రంగారెడ్డి అనేక రంగాలలో మంచి అనుభవం గడించిన నాయకులుగా పేరు పొందారు. ఈయన 1917 సెప్టెంబరు 10వ తేదీన కర్నూలుజిల్లాలో జన్మించారు. 1958 నుంచి 1960 దాకా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులుగాను, 1960 నుంచి రెండేళ్లు శ్రీ సంజీవయ్య మంత్రివర్గంలో ప్రణాళిక, ప్రచారశాఖ మంత్రిగాను పనిచేశారు.

వారి రాజకీయ జీవితం 1930 ప్రాంతంలో విద్యార్థిగా ఉన్నప్పుడు, కొత్తపల్లుం చేసిన పిటకాలలో అరెస్టు కావడంతో ప్రారంభమైంది. పాతికేళ్ల ప్రాయంలోనే కర్నూలు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులయ్యారు.

వ్యక్తి సత్యాగ్రహంలోపల, క్విట్ ఇండియా ఉద్యమంలోను ఆయన కారాగార క్లేశాన్ని అనుభవించారు. 1940 నుంచి ప్రదేశ్ కాంగ్రెస్, అఖిలభారత కాంగ్రెస్ సభ్యులుగా అవిచ్ఛిన్నంగా పనిచేశారు. 1946 లో మద్రాసు శాసనసభకు ఎన్నికైనారు. కొంతకాలం ముఖ్యనచేతక్‌గా ఉన్నారు.

కొంతకాలం కాంగ్రెసు సోషలిస్టు పార్టీలోను, కమ్యూనిస్టుపార్టీలోనుకూడా ఆయన ఉన్నారు. 1962లో శాసనసభకు జరిగిన ఎన్నికలలో వోడిపోయారు. 1966లో శాసన మండలికి కర్నూలు స్థానిక సంస్థల నియోజక వర్గంనుంచి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన పత్రికా రచయిత, బహు భాషావేత్త, నిర్మాణదక్షుడు.

సంక్షేప వీక్షణం:

పాకిస్తాన్‌కు రష్యా ఆయుధాలు

పాకిస్తాన్‌కు ఏవో "కొన్ని ఆయుధాలను" సోవియట్ యూనియన్ ఇస్తుంది అన్న వార్తతో దేశంలో రెండు రకాల చర్చ ప్రారంభమైంది. ఒక రకమైన చర్చలో అగ్రరాజ్యాల విషయంలో భారతదేశం వ్యవహరించిన పద్ధతి విషయం అవుతున్నది. మరొకరకమైన చర్చలో—సోవియట్ల ఈ నిర్ణయం శ్రీమతి ఇందిరాగాంధి భవిష్యత్తుపై ఎట్లా పనిచేస్తుంది అన్నది విషయం అవుతున్నది.

భారతదేశం యొక్క అంతర్జాతీయ సంబంధాలకు సంబంధించిన సమస్యలో శ్రీమతి గాంధి స్థితి భవిష్యత్తును ముడిపెట్టడం అన్నది ఏ విధానం మన జాతి యొక్క ప్రయోజనాలకు విరోధి అన్నదానికి వ్యాఖ్యానంగా అవుతున్నది. కాని అది అట్లా అవుతుందా అంటే, దాన్నిమాచి ఎవరు ఆశ్చర్యపడతారు అంటే ఆశ్చర్యపడేవారుంటారు అని తమ విశ్వాసపు నీడల క్రింద పెంచుకుంటూ వుంటాయి. ఎవరో ఎందరో పనిచేస్తుంటే, తక్కిన అగ్రస్థాయి రాజకీయ నేతలు ఎక్కువగానో, ఏ ఒక్క సమస్య వస్తూనా దానియొక్క మంచి చెడుగులు, ఆ మంచి చెడుగుల మేరకే పరిమితం అవుతూ వుంటాయి. కాని అది అట్లా అవుతుందా అంటే, దాన్నిమాచి ఎవరు ఆశ్చర్యపడతారు అంటే ఆశ్చర్యపడేవారుంటారు అని తమ విశ్వాసపు నీడల క్రింద పెంచుకుంటూ వుంటాయి. ఎవరో ఎందరో పనిచేస్తుంటే, తక్కిన అగ్రస్థాయి రాజకీయ నేతలు ఎక్కువగానో, ఏ ఒక్క సమస్య వస్తూనా దానియొక్క మంచి చెడుగులు, ఆ మంచి చెడుగుల మేరకే పరిమితం అవుత

పల్నాడు సీమలో తీవ్ర అనావృష్టి

సహాయకార్యక్రమాలకై శాసనసభ్యుని విజ్ఞప్తి

గురజాల, జులై 15 : రాష్ట్రంలో ముఖ్యంగా గుంటూరుజిల్లాలో ఇప్పటివరకు వ్యవసాయానికి ఉపయోగపడే వర్షాలు లేనే లేవు. పల్నాటితాలూకా ఎట్టి దుర్భిక్ష పరిస్థితులకు లోను కావంసి వస్తుందో పూహా తీతంగా ఉంది. గత సంవత్సరమే సకాలంలో వర్షాలు లేక పోవడంవల్ల పల్నాటిలో కొంత భాగం క్షామాన్ని ఎదుర్కొనవలసి వచ్చింది. ప్రభుత్వం నాగార్జున సాగర్ నిర్మాణ కార్యక్రమం సాగించి కృష్ణా జలాలు ఆగస్టు చివర వారానికి అందజేసింది. దాని ఫలితంగా వర్షాలు సకాలంలో రాకపోవడంవల్ల నిరాశతో కృంగిపోయిన రైతులు కృష్ణా జలాలు పొలాలలో ప్రవహించడంవల్ల కొంచెం తేరుకోగలిగారు. పంటల ఫలితాలను జట్టి చూస్తే రైతుకు లాభించినది చాల తక్కువ. దానికితోడు పంటలకు సరియైన ధరలు లేకపోవడంవల్ల ఋణభారంతో రైతు మరింత కృంగిపోవడం జరిగింది అని శాసన సభ్యుడు శ్రీ కొత్త వెంకటేశ్వర్లు తెలియజేస్తున్నారు.

గురజాల పంచాయతీ సమితి, పిడుగురాళ్ల సమితి ప్రాంతాలలోని గ్రామాలు శ్రీ వెంకటేశ్వర్లు పర్యటించారు.

ఇటీవల పల్నాడు అయిదేసి సంవత్సరాల కొకసారి కరువుకాటకాలకు లోనవుతూనే ఉంది. ప్రభుత్వం శాయశక్తులా సహాయం చేస్తూనే ఉంది. నాగార్జున కాల్వ నీరుతో పంటలు పండించుకుందామని ఎంతో ఆశతో పొలాలు సరమ్మత్తు చేసుకుని సిద్ధంగా రైతు ఉన్నాడు. గత సంవత్సరం రైతు దెబ్బ తిన్నందుకు, భూమితనఖా బ్యాంకు ఎంతో ఆదుకొంది. మంచినీళ్ల బావుల్లో నీరు ఎండిపోతూంది. కొన్ని గ్రామాలలో మనుష్యులకు నీరు త్రాగడానికి కూడా కటకట లాడుతున్నారంటే అతిశయోక్తి కాదు. ఎక్కడ చెదికినా పశుగ్రాసం లేదు.

ఫీక రెక్కా ఆడితేగాని డొక్కా ఆడని వ్యవసాయ కూలీల పరిస్థితి చాలా ఆందోళన కరంగా ఉంది. గత ఏప్రిల్‌నుండి ప్రభుత్వం కరువు పనుల క్రింద రిధింపైపోయిన జిల్లా బోడ్డు రోడ్డులు సరమ్మత్తు చేయించడానికి బావులు లోతు చేయడానికి అసలు బావులు లేని గ్రామాల్లో కొత్త బావులు త్రవ్వించడానికి సాగిస్తున్న కృషి, ప్రజల్లో ఉత్సాహాన్ని పురిగొల్పినమాట యదార్థమే. అందుకు ప్రభుత్వాన్ని అభినందించకుండా ఉండలేను కాని ఆ పనులన్నీ సామాన్యమైన పరిస్థితుల్లో యథాతథంగా జరుగవలసినవే. ఇప్పుడు ఈ ఏడు దుర్భిక్ష పరిస్థితులు ఎక్కువగా ఏర్పడ్డాయి. వ్యవసాయ కూలీలకు బ్రతుకే దుర్భరమైనా ఉన్నది. పశుగ్రాసము లేక పశువులు అల్లాడిపోతున్నాయి. కనుక దుర్భిక్ష పరిస్థితులను నివారించడానికి శాశ్వతమైన పథకాలు రూపొందించవలసి ఉంది అని ఆయన విజ్ఞప్తి చేశారు.

1. పశుగ్రాసం ఉచితంగా రైతు స్థాయిని బట్టి సరఫరా చేయాలి. 2. గ్రామగ్రామాన్ని గోధుమ—ఇతర ఆహార పదార్థములు సరసమైన ధరలకు సక్రమంగా సరఫరా చేయించడానికి డిపోలు ఏర్పాటుచేయాలి. 3. ఐ.ఎం.ఎస్. గాని స్వల్పకాల ఋణాలు నగదు రూపంలో వెంటనే రైతులకు పంపిణీ చేయించాలి. 4. కార్మికులకు పని కల్పించడంకోసం కొత్త రోడ్లు నిర్మించాలి. 5. ప్రతి సమితిలో భూగర్భ జలాలను పరిశోధన వెంటనే చేయించి సర్ బోరింగ్ మిషన్ ద్వారా బావులు త్రవ్వకం ప్రారంభించాలి అనికూడా ఆయన పేర్కొన్నారు.

ఈ పల్నాటిలోగల గురజాల పిడుగురాళ్ల సమితులకు ఒక్కొక్కదానికి పై కార్యక్రమ నిర్వహణకు అయిదు ఆరు లక్షలు కేటాయించటం అవసరం అనికూడా ఆయన పేర్కొన్నారు.

—:o:—

చీరాల యువజన సేవాసమితి కార్యవర్గం

చీరాల, జులై 13 : చీరాల పట్టణ యువజన సేవా సమితి వారు చీరాల ఆంధ్ర రత్న మునిసిపల్ హైస్కూలు 1 వ ఫారం విద్యార్థులకు నోటు పుస్తకాలు ఉచితముగా యిచ్చారు. ఈ సందర్భంలో జరిగిన ఉత్సవానికి చీరాల మున్సిఫ్ మజిస్ట్రేటు వీరయ్య అధ్యక్షులు శ్రీ చిట్రా రాఘవయ్య అధ్యక్షత వహించారు. ఆంధ్రరత్న మునిసిపల్ హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ నారపరాజు శ్రీ కృష్ణమూర్తి 1వ ఫారం విద్యార్థులకు ఉచితంగా 1000 నోట్సు పుస్తకాలు అందచేశారు.

సమితికి సూతనంగా ఈ క్రింది కార్యవర్గమును ఎన్నుకొన్నారు. శ్రీ అందె పున్నయ్య అధ్యక్షులు. శ్రీ అన్నారు సుబ్రహ్మణ్యం ఉపాధ్యక్షులు. శ్రీ గుడ్డంటి ఆదినారాయణ కార్యదర్శి. శ్రీ లన్నదాత వెంకటనరసింహారావు సంయుక్త కార్యదర్శి. శ్రీ గుడ్డంటి సుబ్బారావు కోశాధికారి. శ్రీ రుచరం కాంతయ్య. శ్రీ లక్షదాతి సూర్యప్రకాశరావు. శ్రీ చిట్రా సుబ్బారావు శ్రీ వల్లాని రాములు. శ్రీ నరి వెంకటనరసింహారావు, శ్రీ పంగను వీరయ్య డైరెక్టర్లుగా ఎన్నుకోబడినారు. శ్రీ కర్యం పూడి వెంకటేశ్వర్లు వందన సమర్పణ చేశారు.

—:o:—

లిరుచిరాపల్లి, జులై 12 : కావేరిలో మొన్న జరిగిన పడవ ప్రమాదంలో ఇప్పటికి 15 శవాలు దొరికాయి. ఇన్నీ స్త్రీ శవాలే. ఈ ప్రమాదం కట్టాల్చై, శ్రీరామ సముద్రముల మధ్య జరిగింది.

భారత రాష్ట్రపతి డాక్టర్ జాకీర్‌హుసేన్‌కు తమిళనాడు తేదీన మాస్కో విమానాశ్రయంలో సోవియట్ అధ్యక్షుడు శ్రీ నికొలాయ్ పొడ్గోర్నీ, ప్రధాని శ్రీ కోసిగిన్ స్వాగతం

క్రీడారంగం:

హైద్రాబాద్ జట్టుపై దక్షిణ మధ్య రైల్వే గెలుపు

రహీం ఫుట్‌బాల్ పోటీలు

హైదరాబాద్, జులై 14 — నేడిక్కడ ఘోషామహల్ పోలీస్ స్టేడియంలో జరిగిన రహీం ఫుట్‌బాల్ లీగ్ పోటీలో దక్షిణ మధ్య రైల్వే జట్టు, హైదరాబాద్ స్పోర్టింగ్ జట్టును నోడించింది,

మద్రాసు హాకీ పోటీలు

మద్రాసు, జులై 14 : నేడిక్కడ జరిగిన ఎం. సి. సి. హాకీ పోటీలో మైసూరు పోలీసు జట్టు, టి. ఐ. సైకిల్స్ జట్టుపై 3—0 గోలులు తేడాతో వోడించి క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నది.

క్రీడా కారులకు ఉపకారవేతనాలు

హైదరాబాద్, జులై 14 : అర్హులైన క్రీడాకారులకు ఉపకార వేతనాలు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ క్రీడా మండలి నిశ్చయించిందనీ దీనికి సంబంధించిన వివరాలు రూపొందిస్తున్నారని తెలుస్తున్నది.

పారిస్‌లో టెన్నిస్ పోటీలు : లేవర్ గెలుపు

పారిస్, జులై 14 : నిన్న ఇక్కడ జరిగిన అంతర్జాతీయ ప్రొఫెషనల్ టెన్నిస్ పోటీలలో పురుషుల సింగిల్ ఫైనల్స్‌లో ఈ ఏడాది వింబుల్డన్ చాంపియన్ రాడ్‌లేవర్ జాన్ న్యాకాంబెపై 6—2, 6—2,6—3 స్కోరు తేడాతో గెలుపొంది ప్రపంచంలో ఉత్తమ టెన్నిస్ చాంపియన్‌గా తన ఆధిక్యత నిలుపుకున్నాడు.

వెయిట్ లిఫ్టింగ్‌లో కొత్త ప్రపంచ రికార్డు

టోక్యో, జులై 14 : సెంట్రల్ జపాన్‌లోని టోకి నగరంలో ప్రారంభమైన మూడు రోజుల జాతీయ వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో మొదటి రోజున మనావు కాట్ జూనియర్ ఫెదర్ వెయిట్ జర్క్‌లో 145 కిలోలు ఎత్తి కొత్త రికార్డు నెలకొల్పాడు.

—:o:—

సంద్యాలలో శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్యకు సన్మానం

సంద్యాల, జులై 10—స్థానిక మున్సిపల్ హయ్యర్ సెకండరీ పాటశాల భవనములో స్థానిక భగవత్ సేవా సమాజము వారిచే శ్రీ నివర్తి వెంకట సుబ్బయ్యగారిని రాష్ట్ర శాసనమండలి సభ్యులుగా గవర్నర్ గారు నియమించిన సందర్భమున, వారి గౌరవార్థము స్థానిక మున్సిపల్ చైర్మన్ శ్రీ వరదంశెట్టి జంబులన్నగారి అధ్యక్షతన ఇటీవల సన్మానం, అల్పాహార విందు జరిగాయి.

శ్రీ భగవత్ సేవా సమాజం కార్యదర్శి శ్రీ కటకం నాగిసెట్టి సన్మానపత్రాన్ని చదివి సూతన వస్త్రాలను శ్రీ నివర్తి వెంకట సుబ్బయ్యకు సమర్పించారు.

సభాధ్యక్షులు శ్రీ జంబులన్నగారు శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్య మూడు దశాబ్దాలుగా చేసిన ప్రజాసేవకు అనుగుణంగా ప్రభుత్వం శాసన మండలి సభ్యత్వాన్ని యిచ్చి గౌరవించారన్నారు.

ఆ తర్వాత మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీ అత్కూరు నాగభూషణంసెట్టి, మున్సిపల్ ఉపాధ్యక్షులు శ్రీ మరియాద చిదంబరప్ప, మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ తాళ్ళపల్లి వీరయ్యసెట్టి, డాక్టర్ వి. లిరుమలరావు, మున్సిపల్ కార్యదర్శి శ్రీ సై. వి. రమణారెడ్డి, మాజీ శాసన సభా సభ్యులు శ్రీ గౌవరం వెంకటరెడ్డి, కాంగ్రెసు నాయకుడు శ్రీ ఎముకూరు ఎల్లయ్యసెట్టి, శ్రీ మేడారామకృష్ణయ్యసెట్టి శ్రీ నివర్తి వెంకట సుబ్బయ్య గారి గుణగణాలను చేసిన సేవలను ప్రస్తుతించారు. సంద్యాలలో జూనియర్ కళాశాల స్థాపన, మురుగు నీటి పారుదల స్కీము, గృహములు కొరత తీర్చడానికి కృషి చేయాలన్నారు.

సన్మాన పత్రానికి సమాధానమిస్తూ శ్రీ నివర్తి వెంకట సుబ్బయ్య ప్రజల సూచనలం ప్రజా సౌకర్యములను సమకూర్చుటకు శక్తి వంచన లేక కృషి చేయగలనన్నారు.

శ్రీ భగవత్ సేవా సమాజ అధ్యక్షులు శ్రీ జొన్నలగడ్డి సుబ్బరాయుడుసెట్టి వందన సమర్పణ చేశారు.

—:o:—

ఒంగోలులో భాష్యప్రసంగాలు

ఒంగోలు, జులై 12 విద్యారణ్య మహాస్వాములవారు ఐదేకమూడామణి భాష్య ప్రసంగములు సరిసమాప్తమైనాయి. సరి సమాప్తి సమయమున శ్రీ స్వాములవారిని పుచితరీతిని పూజాదికములు జరిపి సన్మానించినారు. శ్రీ విద్య జ్ఞానేంద్రసరస్వతి స్వాములవారు సభా కార్యక్రమంలో పాల్గొన్నారు.

శ్రీయుతులు ధరా రామనాథ శాస్త్రి, అవధి పూడి వెంకటసుబ్బారావు శ్రీ స్వామివారి ఉపన్యాసములకి అందరినీ ఆకర్షించి ముగ్ధుల్ని చేసిందన్నారు. శ్రీ ఏమరాజు నరసింహారావు (జ్ఞానప్రభ సంపాదకులు) వందన సమర్పణ చేశారు.

సాగర్ ఎడమ కాలువ ఆయకట్టుదారులకు పరపతి సౌకర్యం : అధికారి వెల్లడి

నల్గొండ, జులై 14 : ఖరీఫ్‌పంటకాలంలో నాగార్జునసాగర్ ఎడమకాలువ ఆయకట్టు కింద రైతులకు సహకార సంఘాలద్వారా ఆరులక్షల స్వల్పకాలిక ఋణాలు యివ్వడానికి, మూడువేలమందిని నూతనంగా సభ్యులుగా చేర్చించడానికి నిర్ణయించిన లక్ష్యాన్ని సహకార విస్తరణాధికారుల సమావేశంలో సహకార శాఖ డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ వి. వెంకటేశ్వర్లు వివరించారు.

సహకారరంగం పురోభివృద్ధిని సమీక్షించారు. బకాయిదారులపై దావాలు, గణాంక సమాచారం, నిల్వల తనిఖీ పూర్తిచేయవలసిన అవశ్యకతను వివరించారు.

సహకార సంఘాలు పటిష్ఠవంతంగా నిర్వహించడానికి జాతీయ సహకార అభివృద్ధి కార్పొరేషను తలపెట్టిన మేనేజీరియల్ ఆర్థిక సహాయంకింద నల్గొండ దక్షిణసర్కిల్‌కి 7,500 రూపాయలు కేటాయించబడిన వన్నారు.

సహకార పరపతి సంఘాలలో ఆర్థికంగా వెనుకబడినవారినుంచి రావలసిన అనుమానాస్పద బకాయిలు చెల్లించడానికి అవకాశంగా సభ్యుల సంఘాలకు పన్నెండున్నర శాతం గ్రాంటుల రూపంలో యివ్వడానికి ప్రతిపాదనలు పంపవలసిందిగా రాష్ట్రానికి 50లక్షలు కేటాయించినట్లు సమావేశంలో తెలియజేశారు.

—:o:—

అనపర్తిలో ఐ. యల్. టి. డి. కార్మికుల పరపతి సంఘం

రాజమండ్రి, జులై 10 : ఐ. ఎల్. టి. డి. కార్మికుల పరపతి సంఘం వాటా దారుల సమావేశం ఇటీవల అనపర్తిలో జరిగింది. శ్రీ గండేటి వెంకట్రావు అధ్యక్షత వహించారు.

కార్యదర్శి శ్రీ కె. వి. నరసింహాచార్యులు ఆడిట్ నివేదిక సమర్పించారు. ఋణాల విషయంలో సందేహాది కార్మికుల అవసరాలను సంఘం తీర్చలేక పోయినది.

ఐ. ఎల్. టి. డి. కంపెనీవారినుంచి వడ్డీ లేకుండా లక్ష రూపాయలు ఋణం కావాలని కోరారు.

బియ్యం, రవ్వ, పైదావంటి నిత్యావసర వస్తువులను స్టాక్కుకు సక్కయి చేయాలని, పంచదార కోటా పెంపుదల చేయాలని సమావేశంవారు ప్రభుత్వాన్ని కోరారు.

శ్రీ లాడి సత్యనారాయణరెడ్డిని లక్ష్యక్షులుగా, శ్రీ కె. అబ్బాయి ఉపాధ్యక్షులుగా, శ్రీయుతులు కర్రి రామకృష్ణారెడ్డి, చల్లా బాబురెడ్డి, ఎస్. వెంకన్న, కర్రి సూరిరాజు, సై. ఆనందం, శ్రీమతి కాంతమ్మ, పి. అప్పం సరసమ్ములను డైరెక్టర్లుగా ఎన్నుకున్నారు.

—:o:—

జగ్గయ్యపేట కళాశాల ఆగస్టు మొదటి తేదీనుంచి తరగతులు ప్రారంభం

జగ్గయ్యపేట, జులై 13: శ్రీమతి గెంటేలశకుంతలమ్మ కళాశాలను ఆగస్టు మొదటి తేదీన ప్రారంభిస్తారు. ఆర్యవైశ్య హాస్టలులో కళాశాల కార్యాలయాన్ని నిన్న ప్రారంభించారు. శ్రీమతి గెంటేల నరసమ్మ దంపతులు పూజాదికం నిర్వర్తించారు.

స్థానిక హైస్కూల్ సెకండరీ పాఠశాలలో కళాశాల తరగతులు ప్రారంభిస్తారు. ఈ నెల 25 ప్రిన్సిపాల్, లెక్చరర్ల నియామకానికి యింటర్వ్యూలు జరుగుతాయి. సెలక్టు చేసిన వారికి ఇంటర్వ్యూ కార్డులు పంపుతారు. 20వ తేదీలోగా విద్యార్థులు తమ సీట్లు రిజర్వు చేసుకోవచ్చు.

దేవాదాయశాఖ నీద విద్యార్థులకు ఉచిత భోజన సమితి ఏర్పాటు చేస్తారు.

—:o:—

కొత్తగూడెం, జులై 13: ఇమ్మంబిల్లాలో ట్యూటెక్స్‌పో శిలాన్యాస ప్రధమంగా జూన్ 28వ తేదీ ఇమ్మంలో ప్రారంభించారు.

ఇంతవరకు 105 ఆర్డర్ విక్రయాలు జరిగాయి. ఈ నెలాఖరువరకు ఆర్డర్ కొనసాగుతుంది. గ్రామీణులు ఉత్సాహంతో ముందుకు వస్తున్నారు.

రాజమండ్రికి డ్రైనేజి సౌకర్యం

97 లక్షలతో పథకం: కౌన్సిల్ తీర్మానం

రాజమండ్రి, జులై 13 : రాజమండ్రి పురపాలక సంఘం అవసర సమావేశం నిన్న సాయంత్రం కౌన్సిలుహాలులో అధ్యక్షులు శ్రీ పోతుల వీరభద్రరావు అధ్యక్షతను జరిగింది.

పట్టణానికిసమగ్రమైన మురుగునీటికాల్వల పథకానికిగాను రూ. 97.24 లక్షలు అంచనాలోనూ రూ. 64.82 లక్షలు జీవితభీమా సంస్థనుంచి అప్పు తీసుకొనుటకూ పంచనీటి అభివృద్ధిపథకం అమలుకుగానుప్రథమ ద్వితీయ స్థాయిలో రూ. 20.89 లక్షలు జీవిత భీమా సంస్థనుంచి అప్పుకొరకూ దరఖాస్తులు పంపమని మున్సిపల్ డైరెక్టరుగారి సూచనను ఆమోదిస్తూ దరఖాస్తులు చేయుటకు నిర్ణయం తీసుకున్నారు.

సమావేశంలో సభ్యులు కూర్చోగానే కాంగ్రెసుపక్ష సచేతక్ శ్రీ వనం నాగేశ్వరరావు పట్టణంలో కుక్కల బెడద ప్రజలను తరచు కరవడమూ రోడ్డు అతుక్రభవరచడమూ సభ దృష్టికి తెచ్చి, స్వయంగా ఎన్నిసార్లు ఆరోగ్య అధికారికి చెప్పినా చర్య తీసుకోలేదన్నారు.

అధికార పక్షానికి చెందిన శ్రీ ఆదారి సాంబమూర్తి, శ్రీ బూర సీతారాంలు ఈ సమస్యనికాకుగా ఉన్నదని శ్రీ వనం వారిని సమర్థించారు. కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ వాక రామస్వామి హెల్త్ డిపార్టుమెంటు విధి నిర్వహణలపట్ల శ్రద్ధవహించే చర్య తీసుకోవలన్నారు. అధ్యక్షులు కుక్కల బాధ వాస్తవమేనని హెల్త్‌ఆఫీసరు తగు తక్షణ చర్య తీసుకొనే ఏర్పాటు చేస్తామన్నారు.

మురుగు కాల్వలలోనుంచితీసి గట్టుపై వేసిన బురదమట్టి ఎన్ని రోజులకూ ఎత్తివేయక పోవటం అది కుళ్ళు కంపు కొడుతూ ఉండటం శ్రీ నార శ్రీరాములు (కాం) సభా దృష్టికి తెచ్చారు. శ్రీ అల్లం గురయ్య (క) రారీలు లేవంటూ చెప్పేకంటే పనికి రాక మూలబడిన వాటి నమ్మి కొత్తని కొనరాదా అని ప్రశ్నించారు. అధ్యక్షులు మురుగు కాల్వలనుంచి తీసిన మట్టి ఎత్తివేయుటకూ, వాటర్ వర్క్సు సిబ్బంది అజమాయిషి విషయంలో ప్రత్యేక శ్రద్ధ ఇంజనీరు తీసుకోగలరన్నారు.

మున్సిపల్ సెకెండరీ స్కూల్సు ఆరింటిలోనూ ప్రవేశానికి విద్యార్థులు ఇబ్బందిపడకుండా ఆదనపు డివిజన్లు పెడితే కావలసిన ఫర్నిచరు కొనుటకూ, ఉపాధ్యాయులను నియమించుటకూ, ప్రభుత్వ గ్రాంటు ఆలస్యమైనా మున్సిపల్ సొమ్ము వెచ్చించి ఈ పని చేయుటకూ కౌన్సిలు ఏకగ్రీవంగా తీర్మానించింది. (స్వ.వి.)

—:o:—

కాకినాడ లయన్స్‌క్లబ్ నూతన కార్యవర్గం

కాకినాడ, జులై 12: ఇటీవల జరిగిన లయన్స్‌క్లబ్ సమావేశానికి శ్రీ ఎస్. జోగారావు అధ్యక్షత వహించారు. కొత్త కార్యవర్గం పదవీ స్వీకారం చేసింది.

పదవీ విరమణ చేస్తున్న సంయుక్త కార్యదర్శి శ్రీ పి. ఎస్. శాస్త్రి క్లబ్ నివేదికను సమర్పించారు. క్లబ్‌చేబూనిన వివిధ కార్యక్రమాలను నిర్వహించారు.

అన్ని సమావేశాలకు హాజరయినందుకు శ్రీ ఎస్. జోగారావు, శ్రీ కందా అప్పారావు, పి. ఎస్. శాస్త్రి, జి. వి. యస్. రాజులకు బహుమతులు యిచ్చారు.

రెండవ జోన్‌కు అధ్యక్షులుగా శ్రీ ఎస్. జోగారావు న్యూనేట్ చేయబడినారని శ్రీ శ్రీనివాసులురెడ్డి ప్రకటించారు.

కాకినాడ జనరల్ ఆసుపత్రికి శ్రీ కోట హనుమంతరావు పెడస్టల్‌ఫాన్ యిచ్చారు. బీద విద్యార్థులకు పాట్యపుస్తకాలు ఉచితంగా యివ్వడానికి మెక్లారిన్ ఉన్నత పాటశాలకు శ్రీ ఎల్. కంగారావు నూరు రూపాయలు యిచ్చారు.

కొత్త సభ్యులు శ్రీ పి. రామలింగారెడ్డి శ్రీ బోడారామంలను శ్రీ శ్రీనివాసులురెడ్డి పరిచయం చేశారు. ఇది స్వచ్ఛంద సేవాసంస్థ అని సోదరభావంతో వ్యవహరించేదని ఆయన వివరించారు. భారత విద్యా విధానాన్ని విమర్శించారు. సామాన్యుల ప్రయోజనాలకను గుణంగా ప్రవర్తించాలన్నారు.

కొత్త అధ్యక్షుడు, శాసన మండలి సభ్యుడు శ్రీ పైడా వెంకట నారాయణ జోగారావు సేవలను ప్రశంసించారు. శ్రీ బక్కు సన్యాసిరావు అభినందనలు తెలిపారు.

కార్యదర్శి శ్రీ కౌల్సన్ వందన సమర్పణ చేశారు.

రైయస్ డిప్యూటీ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ ఎస్. శ్రీనివాసులురెడ్డి పదవీ స్వీకార కార్యక్రమం నిర్వహించారు.

—:o:—

పట్టపాచీల శివక్షేత్ర పునరుద్ధరణ సంఘం

కొప్పూరు, జులై 13: శ్రీ పట్టపాచీల మహాశివక్షేత్రానికి శ్రీపాలకోడేటి ధామలింగేశ్వరరావు అధ్యక్షులుగా పునరుద్ధరణ సంఘాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

శ్రీయుతులు బచ్చాది అప్పన్నయ్యనాయుడు ఎం ఎల్. ఎ. అల్లూరి బాపినీడు, వరప్రసాద మూర్తిరాజు ఎం. ఎల్. ఎ., కె. రామిరెడ్డి ఎం. ఎల్. ఎ., కె. బుచ్చిరాయుడు ఎం. ఎల్. ఎ., పెనాతా శివరామ శాస్త్రి, కనుమూరి సుబ్బరాజు, చేకూరి వెంట్రామరాజు, బి. వి. ఎస్. రమణారెడ్డి, కానుమోలు వెంకట నరసమ్మగార్లు సై సంఘంలో సభ్యులుగా ఉన్నారు.

ఈ సంఘం మొదటి సమావేశం ఆగస్టు మొదటి తేదీన ఆ క్షేత్రంలో జరుగుతుంది. మంత్రి శ్రీరుద్రరాజు రామలింగరాజు సమావేశానికి అధ్యక్షత వహిస్తారు. దేవాదాయ కమిషనర్ కూడా రానున్నారు.

—:o:—

బూర్గంపాడు బ్యాంకుల ఎన్నికలు

కొత్తగూడెం, జులై 13: బూర్గంపాడు సహకార కేంద్రబ్యాంకు డైరెక్టర్ల సంఘం ఎన్నికలను సబ్‌రిజిస్ట్రారు శ్రీ కె. వి. ఎల్. నరసింహారావు జరిపించారు.

అధ్యక్షులుగా శ్రీ దుగ్గిరాల రామిరెడ్డి, ఉపాధ్యక్షులుగా శ్రీ దుద్దుకూరి సీతారామయ్య డైరెక్టర్లుగా శ్రీయుతులు రేపాక నాగభూషణం, దుగ్గిరాల లక్ష్మణస్వామిరెడ్డి' ఆవుల సిద్ధిరెడ్డి, లోకలవెంకటయ్య, కీపుపిచ్చిరెడ్డి, పింరాపాపుమిరెడ్డిలు ఎన్నికైనారు.

దినదినాభివృద్ధి చెందుతున్న శ్రీశైల దివ్యక్షేత్రం

దేశోద్ధారకుడు వెలిగించినదీపం ఫలితమేనని

శ్రీ వేదాల రామానుజస్వామి ఉద్ఘాటన

("స్వకీయ విలేఖరి")

మార్కాపురం, జులై 13: దేశోద్ధారక నాగేశ్వరరావు పంతులుగారు 1928లో యీ క్షేత్రంలో వెలిగించిన జ్యోతి జీర్ణోద్ధరణ కార్యక్రమములు జరుపబడి నేడు దేదీప్యమానంగా ప్రకాసిస్తున్నదని జీర్ణోద్ధరణ సంఘం సభ్యులు శ్రీ వేదాల రామానుజస్వామి పేర్కొన్నారు.

దేవాలయంలో గ్రంథాలయము స్థాపించి ఆలయాలకు సంబంధించిన సాహిత్యాన్ని భద్రపరచవలసిందిగా ఆయన కోరారు.

శ్రీ ముదికొండవీరభద్రమూర్తి రచించిన "శ్రీశైలమల్లికార్జున సుప్రభాతస సాంధ్యం" అనే సంస్కృత కావ్యానికి ఇటీవల యిక్కడ ఆవిష్కరణోత్సవం జరిగింది.

దేవాదాయ ధర్మాదాయశాఖ కమిషనర్ శ్రీ కె. వాసుదేవరావు ఆవిష్కరణ మహోత్సవం జరిపారు.

భక్తుల ఉపయోగార్థం యిక్కడ ప్రధమంగా గ్రంథాలయం నెలకొల్పుతున్నారని అన్నిదేవాలయాలు యీ విధంగా చేయడం సమంజసమని దేవాలయాల సాహిత్యం వివిధ భాషలలోవ్రాయించి ప్రోత్సహించాలనిఅన్నారు.

ఈ ఆవిష్కరణ సభకు క్షేత్ర జీర్ణోద్ధరణ సంఘం సభ్యులు శ్రీ వేదాల రామనుజస్వామి, ధర్మకర్తల సంఘం సభ్యుడు శ్రీ యాతం మహానంద రెడ్డి, కపిలవాయి కాశీరామారావు, ఎం. వెంకటేశమయ్య, తంగిరాల సుబ్రహ్మణ్యశాస్త్రి ప్రభృతులు సభకు హాజరయినారు.

శ్రీ కె. సి. తిమ్మారెడ్డి అధ్యక్షత వహించారు. దేవస్థాన కార్యనిర్వాహణాధికారి శ్రీ కె. మురళీధర్ పరిచయ వాక్యాలు పలికారు.

శ్రీశైల క్షేత్ర గ్రంథాలయానికి కమిషనర్ శ్రీ కె. వాసుదేవరావు ప్రారంభోత్సవం చేశారు. కవులకు రచయితలకు, ప్రోత్సాహం యివ్వబడు తుందని, శ్రీశైలంలో యాత్రికుల సౌకర్యార్థం ఆసుపత్రి, వేదపాటశాల అవసరమని శ్రీ వాసుదేవరావు అన్నారు.

సంస్కృతంలో రచన సాగించిన గ్రంథకర్త శ్రీ ముదికొండ వీరభద్రమూర్తి ప్రసంగించారు.

శ్రీయుతులు కాశీరామారావు, పి. ఆంజనేయాచార్యులు, డి. వి. రమణయ్య ప్రభృతులు శ్రీశైలక్షేత్రప్రశస్త్యాన్ని వివరిస్తూ ప్రసంగించారు.

దేవస్థానం తరపున రూ: 116ల చెక్కును కమిషనర్ శ్రీ వాసుదేవరావు శ్రీ వీరభద్రమూర్తికి అందజేశారు.

కార్యనిర్వహణాధికారి శ్రీ మురళీధర్ వందన సమర్పణ చేశారు.

బందరులో రోశెయ్యకు సన్మానం

("స్వకీయ విలేఖరి")

బందరు, జులై 12: "శక్తికి మించి అక్కుంభభియ్యం ఎగుమతి చేసినందుననే ఈనాడు కృష్ణాజిల్లాలో బియ్యంధర పెరిగింది. జిల్లా కలెక్టరు, జిల్లా సప్లయి అధికారి ఈ పరిస్థితిని గుర్తించి విషమ స్థితిని సరిదిద్దగలరని ఆశిస్తున్నాను"అని శాసన మండలి సభ్యులు శ్రీ కె. రోశయ్య అన్నారు.

శ్రీ రోశయ్య గౌరవార్థం స్థానిక బియ్యం మిల్లర్లు, వర్తక సంఘం ఏర్పాటు చేసిన సభకు డా: పి. ఎస్. చలపతిరావు అధ్యక్షత వహించారు. శ్రీ జి. వి. గున్నయ్యచెట్టి స్వాగతం పలికారు. శ్రీ వేమూరి వెంకటరత్నం స్వాగత వక్తగా చదివారు.

సర్వశ్రీ గుడివాడ రామచంద్రరావు, నాయుడు నాగేశ్వరరావు, తాడేపల్లి బసవయ్య, గుండా రంగనాయకులు, మల్లాది సూరిబాబు ప్రసంగించారు.

సత్తెనపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ఎన్నికలు

సత్తెనపల్లి, జులై 11: ఈ నెల 9వ తేదీన, సత్తెనపల్లి సహకార అర్బన్‌బ్యాంకు ఎన్నికలు, ఎన్నికోద్యోగి, కో—ఆపరేటివ్ సబ్ రిజిస్ట్రారు పి. మోహనదాసు జరిపించారు. డాక్టర్ రత్నాకరం శ్రీనివాసాచార్యులు అధ్యక్షులు, శ్రీ కొప్పురావూరి రాములు—కార్యదర్శిగాను, శ్రీ దేసుగురవయ్య, డాక్టర్ దిగిలా నాగరాజు, మారూరి రామలింగారెడ్డి, కటకం వీరభద్రయ్య, నేముల పున్నయ్యగార్లు డైరెక్టర్లుగాను ఏకగ్రీవంగా ఎన్నికైనారు. (స్వ. వి.)

పంచాయితీల చట్టం సవరణ

సర్‌పంచ్‌ల అభిప్రాయాలు

శ్రీకాకుళం సభ విజ్ఞప్తి

శ్రీకాకుళం, జులై 12 : ఆముదాలవలస గార, నరసన్నపేట, కోటబొమ్మాళి పంచాయితీ సమితులలోని సర్‌పంచ్‌లు యిటీవల కార్లకోట సర్‌పంచ్ శ్రీ సువ్వారి సన్యాసి అప్పారావు అధ్యక్షతన ఇక్కడి జిల్లా పరిషత్ కార్యాలయంలో సమావేశమై యీ దిగువపేర్కొన్న తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు.

సవరణలు సూచించడానికి శ్రీ జలగం వెంగళరావు ఆధ్వర్యాన ఒక సంఘాన్ని ప్రభుత్వం నియమించినా పంచాయితీ సమితుల జిల్లా పరిషత్ చట్టం సవరణను రూపొందిస్తున్నప్పుడు గ్రామ సర్‌పంచ్‌ల అభిప్రాయాలను సూచనలను స్వీకరించడంలో రాష్ట్రప్రభుత్వం విఫలమైందని పేర్కొన్నారు. వెంగళరావు సంఘం నివేదిక పంచాయితీ పత్రిక మొదలయిన వాటిలో ప్రచురించడం జరిగింది.

చట్టంలో పొందు పరచనున్న సవరణల ప్రభావం పంచాయితీలపై ఉంటుంది. అందువల్ల చట్టానికి సవరణ చేసేటప్పుడు అనుభవజ్ఞులయిన సర్‌పంచ్‌ల సూచనలు చాల ఉపకరిస్తాయి.

ఆయా జిల్లాలలోని సర్‌పంచ్‌ల నుండి సూచనలు సలహాలు సేకరించి సవరించిన చట్టం శాసనసభ చర్చించడానికి ముందుగా ప్రభుత్వానికి పంపవలసిందిగా కలెక్టర్లను రాష్ట్ర ప్రభుత్వం కోరాలన్నారు.

వెల్లవెంట్రుకలుండవు

పొగడం మాకు ఇష్టంలేదు. కానీ "మాకే రంజన్" ఆయుర్వేదిక్ సెంటెడ్‌ఆయిల్ తెల్ల వెంట్రుకలను నల్లగా మార్చును. మొదట తెల్ల వెంట్రుకలు నల్లగా మార్చి, అటుపై నలల్ల వెంట్రుకలే వచ్చును. ఈ ఆయిల్ జ్ఞాపకశక్తి, కంటిచూపు వృద్ధిపరచును. లాభం పొందినవారు 1000 పైగా మాకు వ్రాసియున్నారు. లాభం లేకున్న డబ్బు వాపసు. ధర: రు 10.

Western India Co. (S. N.)
P.O. Katri Sarai (Gaya)

స్మాల్ కాజెస్ కోర్టు, మద్రాస్

దావా నెంబరు 5802/1

కేరళ వరదలలో 16 మంది మృతి

వేలాది ఎకరాల పంటచేలు మునక

కాలికట్, జూలై 14: మలబార్‌కోస్తాలో నేటికి మూడు రోజులుగా కురుస్తున్న కుంభవృష్టివల్ల నువిశాల ప్రాంతాలు జలమయమయ్యాయి. వరదల మూలంగా కాలికట్ జిల్లాలో మరణించినవారి సంఖ్య ఇప్పుడు 14కు పెరిగింది. మరో ఇద్దరు చనిపోయినట్లు అనధికార వార్తలు తెల్పుతున్నాయి.

బడగర్ సమీపంలోని ఒక గ్రామంలో నేడు ఒక వ్యక్తి వరదలో కొట్టుకు పోయాడు.

కాలికట్ పట్టణంలోనూ, జిల్లా ఉత్తర ప్రాంతాలలోనూ గత 60 గంటలలో సుమారు 250 మిల్లిమీటర్ల వర్షం పడింది. కాలికట్ పట్టణంలో ఈ రాత్రి కూడా ఎడతెరపి లేకుండా వర్షం పడుతోంది.

వరదల మూలంగా కాలికట్—కన్నూర్‌ల మధ్య రైళ్ళే, టెలికమ్యూనికేషన్ సదుపాయాలు విచ్ఛిన్నమయ్యాయి.

పైనాడ్ ప్రాంతాని కాలికట్‌లోసంబంధం తెగకుండా పోయింది. జిల్లాలో కనీసం మరొక డజన్ బ్రిడ్జిలపై రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

కాలికట్ పట్టణంలోనూ, జిల్లాలోనిపెక్కు ఇతర ప్రాంతాలలోనూ వల్లపు ప్రాంతాలు మూడు నుంచి ఎనిమిది అడుగుల నీటిలో మునిగిఉన్నాయి.

నీటిలో చాలా ప్రాంతాలు వరదలపాలు కావడం వారంలో ఇది రెండవసారి.

సుమారు 15 వేల మంది జనం తమ ఇళ్ళువాకిళ్ళు విడిచి, సురక్షిత ప్రాంతాలకు వెళ్ళి వుంటారని అధికారుల అంచనాలు తెల్పుతున్నాయి. ఒక్క కాలికట్ పట్టణంలోనే 3500 మందిపైగా జనంగల సుమారు 700 కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

నేడు పెరంబ్రా సమీపంలో ఒక ఇళ్ళు కూలి ఒక బాలుడు గాయపడ్డాడు. నిన్న మలపురం సమీపాన ఒక పాటశాల పెద్ద కూలి మరొక బాలుడు గాయపడ్డాడు.

పైనాడ్ ప్రాంతంలో అనేకచోట్ల మట్టి పెళ్ళలు విరిగి పడ్డాయి. ఎంతనష్టం సంభవించిందీ అంచనా వేయవలసి ఉంది.

వరదల మూలంగా కనీసం 40 ఇళ్ళు పూర్తిగానో, పాక్షికంగానో నాశనమయ్యాయి. తాళాచెట్లు కూలిపోయాయి.

జిల్లాలో ఎనిమిది వేల ఎకరాలకు పైగావరి పొలాలు నీటిలో మునిగి ఉన్నట్లు అధికార వర్గాల ద్వారా తెలిసింది.

కాలికట్ పట్టణంలోని పాల్కడపు పంపింగ్‌స్టేషన్ నీటిలో మునిగి ఉన్నది. మూడు పంపింగ్ యంత్రాలు, ఒక జెనరేటరు పనిచేయడం లేదు.

జిల్లాఉత్తర ప్రాంతంలోని పెక్కు గ్రామాలచుట్టూ నీరు చేరడంవల్ల, బాహ్య ప్రపంచంతో వాటికి సంబంధం లేకుండా పోయింది. ఆ ప్రాంతంలో రాకపోకలకు నాటు పడవులను వినియోగించుకుంటున్నారు.

ఉత్తర మలబార్‌లో పెక్కుచోటులు పొంగాయి.కుట్టియాడిది అనేచోట్ల నీటిని తెంచుకుని ప్రవహిస్తోంది.

తెల్లిచేరి పట్టణంలోని పల్లపు ప్రాంతాల నుంచి చాలా మంది జనాన్ని సురక్షితమైన చోట్లకు తరలించారు.

రోడ్లకు గండ్లు పడినందున జిల్లా కలెక్టరు, తదితర అధికారులు వరద పీడిత ప్రాంతాలను తిలకించేవీలు లేక పోయింది.

తిరుచూర్‌కు మూడు మైళ్ళు తూర్పుగా ఉన్న మురియవురం గ్రామంలో ఒక చర్చీ ముందుభాగం కూలి పోయింది.

ఎవరూ గాయపడలేదు.

పలపాడులో గతశనివారం నాడు భారీవర్షం మూలంగా ప్రభుత్వఉన్నత పాటశాల భవనం కూలిపోయింది.

రాజస్థాన్‌లో కొన్ని రైలు బండ్ల పునరుద్ధరణ

జైపూర్, జూలై 14: పశ్చిమరైల్వేలోని సికార్—ఝున్ఝున్‌దాదియా సెక్షన్‌లో సికార్—లోహారు పట్టణాల మధ్య రైలుబండ్ల రాకపోకలను ఈ మధ్యాహ్నం 1 గంటకు పునరుద్ధరించినట్లు పశ్చిమరైల్వే అధికారులు ఇక్కడ తెలియజేశారు.

ఝున్ఝున్‌దాదియా—నలగర్ సెక్షన్‌లో రాత్రి 10 గంటలకు రైలు బండ్ల రాకపోకలను పునరుద్ధరిస్తారని ఆశిస్తున్నారు.

మరు సెక్షన్‌లో రైలుమార్గం రేపటికి బాగుపడుతుందనుకొంటున్నారు.

కుచమన్ పట్టణంలో సహాయక చర్యలు నిర్వహించేందుకు సుమారు 200 మంది సైనిక సిబ్బంది పడవలతో సహా వచ్చారు.

నాగర్ జిల్లాలోని కుచమన్, నవన్ పట్టణాలు రెండూకూడా వరదలలో చిక్కుపడి పోయాయనీ, ఆ పట్టణాలలో కమ్యూనికేషన్ సదుపాయాలు విచ్ఛిన్న మయ్యాయనీ నీటిపారుదల మంత్రి శ్రీ రామ్‌ప్రసాద్‌లాంటి ఈ సాయంత్రం పత్రికా విలేఖరులకు తెల్పారు.

సింభార్ ఉప్పునీటి సరస్సునీటితో నిండి పోయిందనీ, ఉప్పుకొటార్లరైల్వేలైన్ పూర్తిగా నీటిలో మునిగి పోయిందనీ ఆయన తెలియజేశారు. ఈ నీరు తీయడానికి ఒకటి రెండు మార్గాలు పట్టవచ్చునని, సింభార్ పట్టణానికి వరద ప్రమాదమేమీ లేదని కూడా మంత్రి చెప్పారు.

వరదల వల్ల కలిగిన నష్టాన్ని అంచనా వేయడానికి వీలులేక పోతున్నదనీ, పెక్కు గ్రామాలచుట్టూ నీరు చేరడమే ఇందుకు కారణమనీ తెల్పారు. భారీవర్షాలవల్ల వందలాది పశువులు కొట్టుకు పోయినట్టు తెలియవచ్చిందన్నారు. గంగానగర్ జిల్లా లోని పాసిమార్‌గర్ పట్టణంలో చాల ఇళ్ళు కూలి పోయాయి.

పశ్చిమ మధ్యప్రదేశ్ జిల్లాలోని పందపీడిత ప్రాంతాలలో ఏర్పాటుచేసి వచ్చిన రాష్ట్ర హోమ్‌మంత్రి శ్రీ దామోదరలాల్ వ్యాస్ మాట్లాడుతూ, జిల్లాలో భారీవర్షాలమూలంగా ఇళ్ళుకూలి పోయిన ప్రతి కుటుంబానికి రు.100 చొప్పున విరాళం ఇవ్వనున్నట్లు ప్రకటించారు.

సహాయక చర్యలు నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ అధ్యక్షతను అధికార, అనధికార ప్రముఖులతో ఒక సంఘం ఏర్పాటుఅయింది.

ఢిల్లీలో కుంభవృష్టి

న్యూఢిల్లీ, జూలై 14: రాజధాని నగరంలో నేడు కుండపోతగా పడిన వర్షం మూలంగా విమానాల రాకపోకలను అంతరాయం కలిగింది. ఒక ఇల్లు కూలిపోయింది. ఒక రైలు వంతెన సమీపాన రాకపోకలు నిల్చిపోయాయి.

ఉదయం 11—30 గంటలనుంచి మధ్యాహ్నం 2—30 వరకు నాలుగు సెంటీమీటర్లకు పైగా వర్షం పడినట్లు సఫ్దర్‌జంగ్ విమానాశ్రయం తాలూకు వాతావరణ విభాగం సమోరు చేసింది.

చాందినీచౌక్ ప్రాంతంలో ఒక ఇల్లు కూలి నలుగురు వ్యక్తులు గాయపడ్డారు. వారిలో ఇద్దరిని ఆస్పత్రిలో చేర్చారు. మిగతా యిద్దరికి ప్రథమ చికిత్సచేసి పంపివేశారు.

గౌహతి—లక్నో ఎక్స్‌ప్రెస్ ఇంజన్ బోల్తా

కలకత్తా, జూలై 14:సిలిగురి సబ్ డివిజన్‌లో న్యూమాల్‌జంక్షన్ సమీపాన రైలు మార్గానికి గండ్లుపడటంవల్ల గౌహతి—లక్నో ఎక్స్‌ప్రెస్‌రైలు బండి తాలూకు ఇంజన్ నిన్నరాత్రి పొద్దుపోయాక బోల్తాకొట్టింది. డ్రైవర్, ఫైర్‌మన్ గాయపడినట్లు నేడు ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యాలయానికి అందిన సమాచారం తెల్పుతోంది.

ఒక కల్వర్ట్‌కు ఇరువైపుల గట్లు వర్షం మూలంగా కొట్టుకు పోగా, కల్వర్ట్‌కాంక్రీట్ నిర్మాణం కుంగిపోయి ఈ ప్రమాదం సంభవించినట్లు తెలుస్తోంది.

రైలుపెట్టెలన్నీ చెక్కుచెదరకుండానే వున్నాయి. ప్రయాణికులెవరికీ గాయాలు తగలలేదు.

సిలిగిరి—అలిపూర్‌దవుర్ మీటర్‌గేజి మార్గంలో రైలు బండ్ల రాకపోకలను తాత్కాలికంగా రద్దు చేశారు.

కలకత్తా నగరంలోని వరద పీడిత ప్రాంతాలలో చిక్కుపడిన జనం సహాయార్థం వివిధ ప్రాంతాలలో 22 కేంద్రాలు నెలకొల్పారు. నేడు వర్షం పడినందున ఆ ప్రాంతాలలో వరదనీరు తీస్తున్నట్లు వార్తలు అందాయి.

డిప్యూటీమేయర్ శ్రీ ఎస్. కె. బన్నాసభ్యుడు

ఉస్మానియా విశ్వవిద్యాలయ స్వర్ణోత్సవం

బొంబాయిలో సంఘం ఏర్పాటుకు సన్నాహాలు

హైదరాబాద్, జూలై 14: ఉస్మానియా విశ్వవిద్యాలయ స్వర్ణోత్సవ సంఘం బొంబాయిలో ఒక ఉపసంఘాన్ని నియమిస్తోంది. పూర్వ హైదరాబాద్ రాష్ట్రంలోని అయిదు జిల్లాలు ప్రస్తుతం మహారాష్ట్రలో ఉన్నాయి. ఈ జిల్లాలోగల ఉస్మానియా విశ్వవిద్యాలయ గ్రాడ్యుయేట్లను, ఇతరులను ఈ ఉపసంఘంలో సభ్యులుగా నియమిస్తారు.

పార్లమెంటు సభ్యులు డాక్టర్ జి.ఎస్. మేల్కోటే, శ్రీ అక్బర్‌అలీఖాన్, విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ శ్రీ ఎల్.జి. దేశపాండే రేపు బొంబాయి వెళ్లి ముఖ్యమంత్రి శ్రీ నాయక్‌ను, మంత్రులను, అధికారులను అనధికారులను కలిసికొంటారు.

మైసూరు ప్రభుత్వం మాదిరిగానే మహారాష్ట్రప్రభుత్వంకూడా సహాయం చేయగలదని స్వర్ణోత్సవ సంఘంవారు భావిస్తున్నారు.

బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెసు సంఘం అధ్యక్షుడు డా: ప్రతాపచంద్రచందర్ తూర్పు కలకత్తాలోని వరద పీడిత ప్రాంతాలలో పర్యటించి, సహాయక చర్యలను స్వయంగా పరిశీలించారు.

కృష్ణనగర్ పట్టణంలో నిన్న సాయంత్రం నుంచి మళ్ళీ వర్షం పడుతున్నట్లు వార్తలు అందాయి.

హుగ్లీజిల్లాలోని సింగూర్, హరిపాల్ పోలీస్‌స్టేషన్లలధ్వర్యంలోని కొన్ని గ్రామాలలో ఇంకా నీరు తీయలేదని, కొన్నిచోట్ల వరద మట్టం పెరుగుతోందనీ వార్తలు వచ్చాయి.

కేంద్ర ఉద్యోగుల సమ్మె కార్యక్రమం

నిర్ణయానికి వివిధ సంఘాల ప్రతినిధులు ఢిల్లీలో నేడు సమావేశం

అహ్మదాబాద్, జూలై 14 : తమ కోర్కెలను సంయుక్తంగా సాధించడానికి భవిష్యత్తులో తీసుకోవలసిన చర్యను గురించి నిశ్చయించేందుకు కేంద్రప్రభుత్వ ఉద్యోగుల సంస్థల ప్రతినిధులు ఢిల్లీలో ఈ నెల 25వ తేదీన సమావేశం అవుతున్నారు.

ఈ విషయాన్ని నేడిక్కడ పత్రికా ప్రతినిధుల సమావేశంలో అఖిలభారత రైల్వే పని వారి సమాఖ్య అధ్యక్షురాలు మిస్ మినిబెన్‌కారా వెల్లడిస్తూ, కరువుభత్యాన్ని వేతనంతో విలీనం చేసే విషయాన్ని, అవసరాల ప్రాతిపదికగా కనీస వేతనం ఏర్పాటు విషయాన్ని పరిష్కర్తృత్వానికి కేంద్రప్రభుత్వం నివేదించాలన్నది ఉద్యోగుల ప్రధాన కోర్కెలు అని తెలిపారు.

రైల్వే ఉద్యోగుల కోర్కెల సాధనకుసంబంధించి సెప్టెంబర్ 11 నుంచి 48 గంటల సమ్మె చేయాలని పిలుపు ఇవ్వాలని అఖిల భారత రైల్వే ఉద్యోగుల సమాఖ్య నిశ్చయించింది కాని ఇతర సంఘాలతో కలసి సమిష్టిగా పోరాటం జరుపడానికి వీలుగా అవసరమైతే ఈ తేదీలో సర్దుబాటు చేసుకోవచ్చునన్నారు.

ఈ రెండు కోర్కెలను పరిష్కర్తృత్వానికి నివేదించగలమని జాతీయ సమిష్టి సలహా మండలి సమావేశంలో ప్రభుత్వం సూచించింది



తిరువనంతపురంలో 17 న పడుదలకానున్న 'గోడలపై విప్లవ' ప్రత్యేక తపాలాబిళ్ళ

కాని ఇప్పుడు ఈ హామీకి కట్టుబడి ఉండడం లేదనీ, అందువల్ల సమ్మె చేయడం మినహా గత్యంతరం లేకపోతున్నదనీ ఆమె చెప్పారు.

ఫైర్‌మన్‌ల సమ్మెపై వ్యాఖ్య

దక్షిణాదిన ఫైర్‌మన్‌ల సమ్మెను గురించి ప్రస్తావించగా, ఫైర్‌మన్‌లకు 14 గంటల డ్యూటీని నిర్ణయించడం గొప్ప ఘటాన్నిసాధించటమే అన్నారు. అయితే సమ్మె విరమించాలని విజ్ఞప్తి చేస్తారా అని అడుగగా, తాము సమ్మెను భగ్నం చేసేవారం కాదన్నారు.

అంతకుముందు పశ్చిమ రైల్వే ఉద్యోగుల సంఘ కేంద్ర కార్యవర్గ సమావేశాన్ని గుజరాత్‌హిందీమజ్దూర్ సభ కార్యదర్శి శ్రీ సత్వర్ లాల్‌షా ప్రారంభిస్తూ, దేశంలోని రాజకీయ పరిస్థితివల్లను, కార్మికులన్యాయమైన కోర్కెల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరివల్లను కార్మికోద్యమం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్నదన్నారు. ఉద్యోగులు ప్రత్యక్ష చర్యకు దిగితే తప్ప, వారి కోర్కెలను ప్రభుత్వము అంగీకరించదన్నారు.

జాతీయ సమిష్టి సలహా సంఘం సభ్యుడు శ్రీ పురోహిత్ ప్రభుత్వంతో సంప్రదింపులు కావడాన్ని గురించి వివరించారు.

సెప్టెంబరు 11 నుంచి 48 గంటల సమ్మె చేయాలని రైల్వే సమాఖ్య చేసిన నిర్ణయాన్ని పశ్చిమ రైల్వే ఉద్యోగుల సంఘ కేంద్ర కార్యవర్గం ఆమోదించింది.

బీహార్ ఉద్యోగుల సమ్మె

పరిష్కారం కనబడనిస్థితి

పాట్నా, జూలై 14: బీహార్‌లో రెండు లక్షల మంది నాలుగవ ఉద్యోగులు చేస్తున్న సమ్మెను అంతం చేయటానికి నేటి రాత్రి వరకు ఎటువంటి లక్షణమూ కనిపించలేదు.

ఢిల్లీనుండి నేటి సాయంత్రం లుచ్చటకు తిరిగి వచ్చిన రాష్ట్రగవర్నర్ శ్రీ నిత్యానందకనుంగో విలేఖరులతో ప్రసంగిస్తూ ఆర్థిక క్లిష్టత దృష్ట్యానూ, రాజ్యాంగ విహితమైన అంశాల దృష్ట్యాను తాము యీ విషయంలో చేయగలిగినది ఏమీ లేదని అన్నారు.

'ఆందోళనలో వున్న నిషేధపు ఉత్తర్వులను దిక్కరించమనానికి ఉద్యోగులు చేసుకున్న పథకం గురించి ప్రస్తావించగా చట్టప్రకారం చర్యలు తీసుకొనబడుతాయి అని అన్నారు.

ఆసుపత్రులలో రోగులకు కలిగే యిబ్బంది గురించి ఆయన తమ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ యిది అమానుషం అని అన్నారు.

—:o:—

పంజాబ్ కాంగ్రెస్‌లో సమైక్యతా సాధన

జైల్‌సింగ్, రాజేవాలాల కృషి

చండీఘర్, జూలై 14 — పంజాబు కాంగ్రెస్‌లో సమైక్యత సాధించడానికి ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ జైల్‌సింగ్, శాసన సభా కాంగ్రెస్ పక్ష నాయకుడు శ్రీ రాజేవాలా ప్రయత్నాలు ప్రారంభించారు.

శ్రీ రాజేవాలా నేడు జనరల్ మేజర్ సింగ్‌తో రెండు గంటలపాటు జరిపిన చర్చలలో యిటీవల పరిణామాలను గూర్చి సమీక్ష చేశారు.

శ్రీ రాజేవాలా యితర నాయకులనుగూడా కలుసుకొన బోతున్నారు. నిన్న సాయంత్రం ఆయన శ్రీ జైల్‌సింగ్‌తో సుదీర్ఘ సమావేశం జరిపారు.

నిన్న సాయంత్రం యిద్దరుకు చేరుకున్న రక్షణ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ కూడా వివిధ వర్గ నాయకులతో చర్చలు జరపగలరట.

న్యూయార్క్‌వాల స్ట్రీట్‌లో పటుపగలు నగ్న నృత్యం

న్యూయార్క్, జూలై 15 : న్యూయార్క్‌వాల్‌స్ట్రీట్‌లోని జార్జి వాషింగ్టన్ విగ్రహంవద్ద నిన్న ఇద్దరు యువకులు, ఇద్దరు యువకులు నగ్నముగా సంతోషంతో నృత్యంచేశారు.

కోండ్రాడం సంగీతానికి తగినట్లుగా వారు నృత్యం చేస్తూండగా, కుమారి యాయోయికసామా అనే చిత్రకారిణి వారి శరీరాలమీద చుక్కలు పడేటట్లు గ్రాఫ్రెపెయింట్ చల్లింది. ఆపియే ఈ ప్రదర్శనను సృష్టించి శారీరకమైన 'ప్రేలుడు' అని దీనికి పేరు పెట్టింది.

"అమిత వేగంగల అనంతి ప్రవాహంలో దూకండి. మీ శరీరాన్ని చుక్కలతో నింపివేస్తాను. స్వస్వరూపం పోగొట్టుకోవడం ఒక్కటే విముక్తి మార్గం" అని కుమారి కుసామా వివరించారు. ఆమె వయస్సు 28 సంవత్సరాలు. ఆమె చేసిన చిత్రరువులు, శిల్పాలు ఇక్కడ, విదేశాలలోను ఉన్న చిత్రశాలల్లో ఉన్నాయి.

5 నిముషాలపాటు సాగిన నిన్నటి నగ్న నృత్యాన్ని సుమారు 15 మంది విహార యాత్రీకులు వీక్షించారు.

పోలీసులు వచ్చేసరికి నర్తకులు త్వరత్వరగా దుస్తులు వేసేసుకున్నారు. అరెస్టులేమీ జరుగలేదు. టూరిస్టుల్లో ఎవరూ పోలీసులకు ఫిర్యాదు చేయలేదని ఒక విలేఖరి చెప్పాడు.

నృత్యం జరుగటంగా ఆ దారిన కారులో వచ్చిన కుటుంబంలోని నలుగురు సభ్యులు, ఆ నృత్యం చూసి ఒక్కసారి నోరు వెళ్లబెట్టి ఆగకుండా వెళ్లిపోయారు.

పోలీసులు 'గొప్ప' వారని ఒక అజ్ఞాత న్యాయవాది కుమారి కుసామాతో అన్నారు. (యు.ఎస్.ఐ.)

వార్సా సభకు ఆహ్వానం

చెకోస్లావాకియా తిరస్కృతి

మ్యూనిచ్, జులై 14 : వార్సాలో జరుగుతున్న శిఖరాగ్ర సభలో పాల్గొనవలసిందిగా అయిదు తూర్పు కమ్యూనిస్టు కూటం దేశాలు పంపిన ఆహ్వానాన్ని చెకోస్లావాకియా తిరస్కరించినట్లు ప్రాగ్ రేడియో నేడిక్కడ తెలియజేసింది.

చెకోస్లావాకియాలో సోషలిజం భవిష్యత్తు పట్ల ఆందోళన తెలుపుతూ సోవియెట్ యూనియన్, పోలెండ్, హంగరీ, పశ్చిమ జర్మనీ బల్గేరియాలు చెకోస్లావాకియా కమ్యూనిస్టుపార్టీకి లేఖలు వ్రాసినట్లు ప్రాగ్ రేడియో వ్యాఖ్యాత వేరాస్లావికోవ్ పేర్కొన్నారు.

ఈ లేఖలలోని వివరాలు బహిర్గతం కాలేదు కాని, వార్సా సమావేశంలో పాల్గొనవలసిందిగా చెకోస్లావాకియాను ఆహ్వానించినట్లు తెలుస్తున్నదని ఈ వ్యాఖ్యాత తెలిపారు.

భారత్‌లో చమురు పరిశ్రమకు అధికంగా ఇరాన్ తోడ్పాటు

టెహరాన్ నాయకులతో మొరార్జీ చర్చలు

టెహరాన్, జూలై 15: భారత ఉపప్రధాన మంత్రి, ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నిన్న మెహరాబాద్ విమానాశ్రయం నుంచి ఇక్కడకు వచ్చిన కొన్ని గంటల తర్వాత ఇరానియన్ నాయకులతో చర్చలు జరిపారు.

మొదట ఆయన ఇరానియన్ ఆర్థిక మంత్రిజంషిద్‌లంజగర్‌తో సంభాషణలు జరిపారు. తర్వాత సాయంత్రం 6—30 గంటలకు ఇరాన్ ప్రధానమంత్రి అమిజలబ్బాస్ హోయిదాతో చర్చలు జరిపారు. అంతకు ముందు శ్రీ దేశాయ్ రేజాషా సమాధిపై పుష్పగుచ్ఛం సమర్పించారు.

ఇవ్వాళ ఈ చర్చలలో ఇరానియన్ ద్రవ్య వ్యవహారాల మంత్రి అనిసీఅఖిని, ఇరాన్ జాతీయ చమురు కంపెనీ అధ్యక్షులుమను షెర్ఎగ్జ్‌వేలు పాల్గొంటారు.

మంగళవారం నాడు శ్రీ దేశాయ్ టెహరాన్ వెడతారు.

భారత్‌లో చమురు పరిశ్రమ పెట్టుబడులలో భాగంగా పెద్ద పెట్రోకెమికల్ కర్మాగారం నిర్మించాలని ఇరాన్ ఆలోచిస్తున్నట్లు టెహరాన్ వర్గంవారు చెప్పారు. ఈ కంపెనీలో భారత ప్రభుత్వానికి, అమెరికా సంస్థ "ఎల్కయిడ్ కెమికల్"కు వాటాలుంటాయి.

ఇది భారత్‌లో ఇరాన్ చమురు పరిశ్రమ యొక్క రెండవ భారీ పెట్టుబడి పథకం కాగలదు. మొదటి మద్రాసులోని కొత్త చమురు శుద్ధి కర్మాగారం భవనానికి ఇరాన్ సహాయం చేసింది.

ఇరాన్‌రాజు వచ్చే ఆకురాలు కాలంలో భారత్‌లో అధికార పర్యటనకై వచ్చినపుడు మద్రాసు చమురుశుద్ధి కర్మాగారానికి ప్రారంభోత్సవం జరగ వచ్చునని ఇరానియన్ వర్గాలు నేడు పేర్కొన్నవి. షా పర్యటనకు సూత్రప్రాయంగా అంగీకరించడం జరిగింది కాని తేదీ నిర్ణయించబడలేదు.

—:o:—

లండన్, జూలై 14: పాకిస్థాన్ రాయబారకార్యాలయం ముందు నేడు రెండు విద్యార్థి వర్గాలు పరస్పర వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రదర్శనలు జరిపారు.

"అయూబ్‌ఖాన్ వర్ధిల్లాలి" అంటూ 35 మంది విద్యార్థులు ఒక వైపునూ, పాకిస్థాన్ వ్యతిరేక నినాదాలు చేస్తున్న 200 మంది విద్యార్థులు వేరొక వైపునుంచూ నినాదాలు చేశారు. ఒక నిరసన పత్రాన్ని కూడా పిలిచి అందజేశారు.

తూర్పు పాకిస్థాన్‌కు యిస్తున్న ఏదారుణ జరుపుతున్న 35 మందిని విడుదల చేయాలని వారు కోరారు.

మిర్చి ఎగుమతిని ప్రోత్సహించే కృషి

అమెరికా, కెనడా, ఆగ్నేయాసియా రాజ్యాలకు పరిశీలక బృందాలు : కేంద్ర ప్రభుత్వ సంకల్పం

హైదరాబాద్, జూలై 15: మిర్చి ఎగుమతులను ప్రోత్సహించేందుకు అమెరికా, కెనడా, పశ్చిమాసియా, ఆగ్నేయాసియా రాజ్యాలకు అమ్మకాలు—దర్యాప్తు బృందాలను పంపాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు వ్యవసాయ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి ఈ ఉదయం శాసన సభ ప్రశ్నోత్తరాల సమయంలో ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ తెల్పారు.

రాష్ట్రంలో గత పదేళ్ళుగా సగటున 1.07 లక్షల టన్నుల మిర్చిపండుతున్నది. ఈ సరుకును భారీ ప్రమాణంలో ముఖ్యంగా సింహళానికి ఎగుమతి చేస్తున్నారు. అయితే సింహళం ఇటీవల భారీ ప్రమాణంలో చైనా నుంచి మిర్చి దిగుమతి చేసుకుంటున్నది. 1964—65లో భారత దేశం సింహళానికి 11,759 టన్నుల మిర్చి ఎగుమతి చేయగా, 1966—67లో 5,877 టన్నుల మేరకు మాత్రమే ఎగుమతి చేయగలిగింది.

మరొక ప్రశ్నకు మంత్రి ప్రత్యుత్తరమిస్తూ జపాన్‌కు, పశ్చిమాసియా, ఆగ్నేయాసియా రాజ్యాలకు పసుపు ఎగుమతి చేయడంలో భారతీయుల ఆగ్రస్థానం, ఆ దేశాలు పాకిస్థాన్, చైనా, బర్మా, థాయ్‌లాండ్ దేశాల నుంచి పసుపు దిగుమతి చేసుకొనడంతో దెబ్బతిన్నదన్నారు.

బొంబాయి మ్యూజియం నుండి అపురూప వస్తువుల చోరీ

బొంబాయి, జూలై 15: వేల్స్‌యువరాజు పురాతన వస్తుప్రదర్శనశాల నుండి యీ వారంలో 12 అపురూపమైన పురాతన వెండి వస్తువులు దొంగిలింపబడినవి. వీటి విలువ 17 వేల రూపాయలని ప్రదర్శనశాల అధికారులు పేర్కొంటున్నారు.

పురాతన వెండి వస్తువులను మొదటి అంతస్తులో ఒక గాజు పెట్టెలో వుంచేవారు.

ఒక తాడు సహాయంతో దొంగ లోనికి ప్రవేశించి గాజులలువులు బద్దలు కొట్టి వీటిని దొంగిలించినట్లు వీరు పేర్కొన్నారు.

దొంగిలింపబడిన వస్తువులతో నిజమయిన నగల దేవాలయం బొమ్మకూడా వున్నది.

పశ్చిమ భారత్‌లో ప్రజాభక్తి మెండుగల ఈ పురాతన వస్తుప్రదర్శనశాలను బొంబాయిమరిపాలక సంస్థ నిర్వహిస్తున్నది.

చైనాకు 100 ఉదజని బాంబులు

1970 నాటికి సమకూరగలవని అమెరికన్ అణుశాస్త్రజ్ఞుని అంచనా

న్యూయార్క్, జూలై 14 :

చైనా 1970 నాటికి 100 ఉదజని బాంబులను కలిగి వుంటుందనీ, 1973 నాటికి లాస్ ఏంజిల్స్, సీటిల్ వంటి అమెరికన్ పట్టణాలపై రాకెట్లతో దాడి చేయగల సామర్థ్యం కలిగి వుంటుందని ప్రసిద్ధ అమెరికన్ అణుశాస్త్రవేత్త శ్రీ రాల్ఫ్ లాసి భావిస్తున్నాడు.

శ్రీ లాసి నేడు న్యూయార్క్ టైమ్స్‌లో ఒక వ్యాసం వ్రాస్తూ, రాకెట్ విధ్వంసక రాకెట్లు తయారీలో పోటీకి స్వస్తి చెప్పే విషయమై అమెరికా సోవియెట్ యూనియన్‌ల మధ్య సంప్రదింపులు జరగాలని ప్రతిపాదించినప్పటికీ, తేలిక రకమైన రాకెట్ విధ్వంసక రాకెట్లు తయారుచేసి, తద్వారా కట్టుదిట్టమైన వ్యవస్థను రూపొందించడానికి అమెరికా తన పథకాలను కొనసాగించగలదని చెప్పారు.

రక్షణ పరిశ్రమనుంచి, రాజకీయ వర్గాల నుంచి వచ్చే వత్తిడి ఇందుకు బాధ్యత వహించగలదని ఆయన విశ్వసిస్తున్నారు.

అణ్వస్త్రాలు, రాకెట్ల విషయంలో చైనా ప్రస్తుత శక్తిని గురించి, భవిష్యత్తులో శక్తిని గురించి ఆయన ప్రస్తావిస్తూ, 1973 నాటికి 100 హైడ్రోజన్ బాంబులు సంపాదించడంలో చైనాకు ఎలాంటి సాంకేతిక, పారిశ్రామిక అవరోధం ఏర్పడజాలదన్నారు.

చైనా ప్రాటో టైప్ ఖండాంతర క్షేపణి తయారు చేసినట్లు లండన్‌లోని కమ్యూనిస్టు వర్గాలవల్ల తెలుస్తున్నది. సింకియాంగ్ రాష్ట్రములో వాయువ్యంగా ఈ రాకెట్ పరికరాలు కలవని, అయితే వీటి ప్రయోగానికి ఇంకా కొన్ని మాసాలు వ్యవధి కలదని వారన్నారు.

ప్రాథమిక ప్రయోగాల అనంతరం చైనా అమెరికా మీదుగా ప్రయోగంచేసే చిన్న ఉపగ్రహాన్ని కక్ష్యలోనికి ప్రయోగించగలదని అమెరికా శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు.

బీహార్ మధ్యంతర ఎన్నికలు

అన్ని స్థానాలకు జనసంఘ్ స్వశక్తిపై పోటీకి నిర్ణయం

పాట్నా, జులై 14: 'కాంగ్రెసేతరం' అనే వ్యతిరేక దృక్పథంతో మాత్రమే, ఎన్నికలలో 'పాత్తు' కుదుర్చుకోనడం సమంజసం కాదని అట్టి 'పాత్తు'లను ఖండిస్తూ బీహార్ రాష్ట్ర జనసంఘ కార్యవర్గం రెండు రోజుల సమావేశానంతరం ఒక తీర్మానం చేసింది.

బీహార్ మధ్యంతర ఎన్నికలలో అన్ని స్థానాలకు కూడా జనసంఘం పోటీ చేస్తుంది అని కూడా యీ రెండు రోజుల సమావేశం మరో తీర్మానంలో వెల్లడి చేసింది.

బీహార్‌లో రెండు కాంగ్రెసేతర ప్రభుత్వాలు పతనమైనాయి. దీన్ని బట్టి కేవలం పార్టీలన్ని కలిసి తెచ్చుకున్న మెజారిటీ వల్ల లాభం లేదన్నది స్పష్టం అయింది. ఒక ప్రభుత్వం పార్టీల విభేదాల వల్ల, మరొకటి స్వార్థప్రయోజనాల కారణంగను పతనమైనాయి అని జనసంఘం భావిస్తున్నది. జనసంఘం యీ సారి మధ్యంతరపు ఎన్నికలలో తన స్వశక్తిపైనే పోటీచేయగలదని ఈ సమావేశం నిర్ణయించింది. అయితే స్థానికంగా ఏవైనా సర్దుబాట్లు అవసరమైతే మాటుక్కి చేసుకుంటారు.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Radhakrishna at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Sambhu Prasad. Phone: Vijayawada 5667 & 5226.